
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 05, ఆగష్టు 2025 | 16 పేజీలు



## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

2లో...





రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్"గా నామకరణం

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.. అందరిది

**నల్గొండ ప్రతినిధి ఆగస్టు 04, ప్రభాతవార్త:** 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదనాతన సౌకర్యాలతో నల్గొం పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లా కు "ఇందిరా భవన్" అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు. పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు.

నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో మ, పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే

2 లో..



2 లో..

# దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలి

**దేశాన్ని మత ప్రాతిపదికన విభజించే కుట్ర**

**ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ మౌనం వీడాలి**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

నల్గొండ టౌన్ ఆగస్టు 04, ప్రభాతవార్త: దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కోరారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం తమకు ఓటు వేయని ముస్లిం, మైనార్టీల పౌరుసత్వాలను రద్దు చేసేందుకు దొడ్డి దారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. బీహార్ లో ఎన్నికలవేళ 65 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. త్వరలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ ఓట్ల తొలగింపు పక్రియ చేపట్టను న్నారని చెప్పారు. ముఖ్యంగా తమకు ఓటు వేయని ముస్లింలు, క్రిస్టియన్లను పౌరసత్వం పేరుతో ఓట్లను తొలగించి రాజకీయంగా

# నిగ్గు తేల్చుతాం.. నివేధికలు అందజేస్తాం

ప్రభాతవార్త – భువనగిరి

ధాన్యం కొను 'గోల్' మాల్ వ్యవహారం యాదాద్రి భువనగిరి జిల్లాలో రోజుకో మలుపు తిరుగుతుంది. కొండను తొవ్వి ఎలుకని పట్టారన్న ప్రత్యేక శీర్షికలతో వార్త దినపత్రిలో ప్రచురితమైన కథనానికి రాష్ట్ర విజిలెన్స్ శాఖ స్పందించింది. సోమవారం ఏకంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ ఓఎస్డి బి.అంజయ్య సారధ్యంలో క్షేత్ర స్థాయి విచారణకు దిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎంత మంది రైతులు వాస్తవంగా ధాన్యం



2వ పేజీలో..

**కూపీ లాగేందుకు క్షేత్ర స్థాయిలోకి రాష్ట్ర విజిలెన్స్ బృందం**

**అక్రమార్కుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు..**

**తీగ లాగితే కదులుతున్న గొంకలు**

మాట్లాడుతున్న మహేష్ కుమార్



2వ పేజీలో..

# బీసీ రిజర్వేషన్ బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్

**పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిది

**(మొదటి పేజీ తరువాయి..)**

నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పట్టిష్టపరచడమే కాక ,పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్హెచ్ 65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు. విజయవాడ హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ, ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి, ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా, బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లంల, ఉడుమడ్ల వద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. పౌర సత్వానికి ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలకు అర్హత లేదని కేవలం తాత ముత్తాతల జన ధ్రువీకరణ పత్రాలు ద్వారానే నిరూపించుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించే కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఆపరేషన్ సింధూరం విషయంలో మోడీ ప్రభుత్వం అనేక అబద్దాలు చెప్పిందని ఆ విషయం ట్రాంప్ నేరుగా చెబుతున్న ప్రధాని మోడీ నోరు ఎందుకు మెదపడం లేదనీ ప్రశ్నించారు. మన శత్రువైన పాకిస్తాన్ సైనాధికారి మునీర్ ను ట్రంప్ పిలిచి విందు ఇవ్వడం మన దేశాన్నీ అవమానకరించినట్లే నన్నారు. ట్రంప్ ఇతర దేశాలకు సుంకాలు 15 శాతం వేస్తే మన దేశంపై వస్తువుల ఉత్పత్తిపై 25!! సుంకాలు విధిస్తున్నాడని విమర్శించారు. ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించాల్సిన ధైర్యం మోడీకి లేదన్నారు. అమెరికాలో ఉత్పత్తి అయ్యే వస్తువులు మన దేశంలో దిగుమతికి ఎలాంటి సుఖాలు వేయకూడదని ట్రంప్ మోడీపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన కాలయాపలతో సాగుతుందని విమర్శించారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాళేశ్వరం, బనకచర్ల పేరిట ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి అప్పులు ఉన్నాయని విషయం రేవంత్ రెడ్డికి తెలుసని ఆయన ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చి కాలయపన చేయడం సరైనది కాదన్నారు. వాగ్దానాల అమలు కోసం క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొందరికి ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇచ్చే విధంగా లిస్టులు తయారు చేయడం సరైనది కాదని, అందరికీ పక్కా గృహాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న లిస్టులను ప్రాజెక్టు అంతర్భాగంగా పరిగణించి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. పెండింగ్లో ఉన్న రుణమాఫీ, రైతు భరోసా వెంటనే విడుదల చేయాలన్నారు. యూరియా కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్

**పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**బీసీలకు న్యాయం కోసం ఢిల్లీకి పీసీసీ నేతల ప్రత్యేక రైలు ప్రయాణం**

**ఆలేరు రైల్వే స్టేషన్లో నేతల ఆత్మీయ స్వాగతం**

**బీసీ ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమంగా మారుతోందని మంత్రులు స్పష్టం**

భువనగిరి , ఆగస్టు 4 ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ బిల్లు యావత్ దేశానికే తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారంబీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు బీసీ నాయకులతో కలిసి చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా వారు ప్రయాణంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే స్టేషన్ వద్ద దిగారు. అక్కడ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతలను ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆలేరు కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాహుల్ గాంధీ బీసీల హక్కుల కోసం నిలబడుతూ దేశ వ్యాప్తంగా బీసీ నినాదాన్ని ఉద్యమంగాతీర్చిదిద్దారన్నారు. బిజెపి ముస్లింలను సాకుగా చూపి బీసీ బిల్లును అడ్డుకోవాలని కుట్ర రాజకీయాలుచేస్తుందని ఆయన ఆరోపించారు .తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నినాదానికి తొలి అడుగులు వేసింది అన్నారు. కుల గణాంకాల సర్వేకు శ్రీకారం చుట్టి అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిందని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతోనే వాస్తవిక న్యాయం జరుగుతుందన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు అవకాశాలు మెరుగవుతాయని,. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో ఆగస్టు 5,6,7 తేదీల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన వివరించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, "తెలంగాణలో బీజేపీకి చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నా, వారు బీసీల సమస్యలపై స్పందించకపోవడం విడ్డూరమన్నారు. బీసీ ఓట్లు పడ్డాయి కానీ, వారి కోసం కేంద్రం ఏమీ చేయడం లేదని,. బీసీలతో చెలగాటమాడుతున్నారని ఆయన విమర్శించారు., సీఎం రేవంత్ రెడ్డి బీసీ కాకపోయినా, వారి సంక్షేమం కోసం ముందడుగు వేస్తూ, కుల గణాంకాల సర్వేకి శ్రీకారం చుట్టారని, ఈ విధానంతో తెలంగాణలో సమానత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.

# నిగ్గు తేల్చుతాం.. నివేదికలు అందజేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

విక్రయించారో.. ట్రక్ షీట్లల్లో పేర్కొన్న రైతుల వివరాలకు, నగదు చెల్లింపుల వివరాల జాబితాలకు ఎందుకు వ్యత్యాసం చోటు చేసుకుందన్న అంశంపై స్థానిక రైతుల నుంచి ఆరా తీశారు. పన్నాల శేఖర్రెడ్డి అనే రైతుకు 1034 బస్తాల ధాన్యంను తూకం వేస్తే వాటిని 1534 బస్తాలుగా ఎందుకు నమోదు చేశారో, దాని వెనుకాల అసలు సూత్రదారులు ఎవ్వరు ఎవ్వరు ఉన్నారో అన్న కోణంలో విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి కూపీ లాగుతున్నారు. వాస్తవంగా సంగెం గ్రామంలో తూకం వేసిన ధాన్యం ఏ ఏ మిల్లులకు ఎగుమతి చేశారో వివరాలను సేకరించి అందుకు సంబంధించిన వివరాలను జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార శాఖ అధికారులతో పాటు పౌర సరఫరాల శాఖ నుంచి సమగ్ర వివరాలను విజిలెన్స్ బృందం సేకరించింది. ఇప్పటికే ప్రభుత్వం వేలం వేసిన ధాన్యం మాయం చేసిన మిల్లుల వివరాలతో పాటు ఖరీఫ్ 2024-25 సీజన్లో ఏ ఏ మిల్లుల నుంచి ఎంత సిఎంఆర్ బకాయి ఉందో వాటి వివరాలను తీసుకోవడంతో పాటు పెండింగ్ సిఎంఆర్ సంబంధించిన మిల్లుల్లో కనీసం క్షేత్ర స్థాయిలో ధాన్యం నిల్వలు ఉన్నాయా.. లేవా అన్న కోణంలో ప్రత్యేక బృందాలుగా విజిలెన్స్ శాఖ కూపీ లాగేందుకు సకరత్తు చేస్తుంది. గుండాల మండలం అనంతారం గ్రామంలో ఎల్ఎన్.రెడ్డి రైస్ మిల్లులో మాయమైన రూ.5 కోట్ల విలువచేసే ధాన్యం వివరాలతో పాటు పోచంపల్లి మండలంలోని ఎల్ఎన్ ఆగ్రో రైస్ మిల్లులో మాయమైన సుమారుగా రూ.10 కోట్ల ధాన్యం నిల్వలపై విజిలెన్స్ శాఖ సివిల్ సప్లై శాఖ నుంచి ఆరా తీశారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వ్యవసాయ శాఖ సిబ్బంది చేతుల్లో ఉండాల్సిన ఈపిఎస్ యూజర్ ఐడిలు సెంటర్ ఇంచార్జీల చేతుల్లోకి ఎందుకు వెళ్లాయి, బోగస్ రైతులను సృష్టించి ఏఏ మిల్లుల్లో ధాన్యం దిగుమతి అయినట్లు ట్రక్ షీట్లు నమోదు చేశారో అన్న కోణంలో రాష్ట్ర విజిలెన్స్ శాఖ ఓఎస్డి సారథ్యంలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. పెండింగ్ సిఎంఆర్ ఇవ్వని మిల్లులపై క్షేత్ర స్థాయిలో ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తేనే అస్సలు గుట్టు రట్టు అవుతుందని విజిలెన్స్ ఓఎస్డి విలేకర్లతో పేర్కొన్నారు. ఈ బృందంలో పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ ఎసిపి యాదయ్య, అదే విభాగానికి చెందిన తహశీల్దార్ జమాల్పాషా, సివిల్ సప్లై మేనేజర్ డి.హరిక్రిష్ణ తదితరులున్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భువనగిరి ,ఆగస్టు 4 ప్రభాతవార్త:

ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సం బంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 71 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డితో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖా స్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీ లించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూశాఖ 42, సర్వే ల్యాండ్ 7, మున్సిపాలిటీ 6, జిల్లా పంచాయతీ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, జిల్లా విద్యా 2 , బ్యాంకు 2, ఎస్సీ కార్పొరేషన్2, హౌసింగ్, ఆర్టీసీ, మెడికల్, పశు వైద్యం, శాఖలకు ఒక్కొకటి చొప్పున అర్జీలను స్వీకరించారు. వివి ధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పి.డి విజయ్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, అధికారులు పాల్గొన్నారు.

# 45.256 కేజీల గంజాయి పట్టివేత

**పట్టుబడిన గంజాయి విలువ రూ. 22,62,800**

**3గురు అరెస్ట్, పరారిలో ముగ్గురు**

**3 సెల్ ఫోన్లు, ఒక వాహనం స్వాధీనం**

ఇల్లందుటౌన్, ఆగస్ట్ 4, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిషేధిత రూ. 22,62,800 విలువ గల 45.256 కేజీల గంజాయి పట్టుకొని, ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు, మరో ముగ్గురు పరారిలో ఉన్నారని, 3 సెల్ ఫోన్లు, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు ఇల్లందు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బొజ్జాయిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం వైపు నుండి ఇల్లందు వైపుకు ఒక మహేంద్ర ఎక్స్ యువీ 300 వాహనాన్ని ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆ వాహనంలో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో నిషేధిత గంజాయి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ గంజాయిని మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన హరిబాబు అలియాస్ హరిఓం ఆదేశాల మేరకు ఒడిస్సా అలూరికోటకు చెందిన రాము, తాతారావు వద్ద నుండి మహాకాల్, జాల్నా జిల్లా, మహారాష్ట్ర భద్రాచలం, ఇల్లందు మీదగా తరిలిస్తుండగా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ కేసు నమోద చేసి ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు, విక్రయాలు జరిపినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించిన అఖిలభక్ష నాయకులు

### హాలియా వద్దు సాగర్ ముద్దు అంటూ ప్రజా పార్టీల నాయకులు ఆందోళన

**నాగార్జునసాగర్. ప్రభాతవార్త ఆగస్టు 4** నాగార్జునసాగర్ కెనరా బ్యాంక్ ఎదుట అఖిలపక్ష ప్రజా పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు, సోమవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ కెనరా బ్యాంకు హాలియా కు తరలించ వద్దంటూ నాగార్జునసాగర్ అన్ని ప్రజా పార్టీల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా హాలియా వద్దు సాగర్ ముద్దు అంటూ ప్రగాఢాలు పలికారు, ఈ ధర్నాతో కెనరా బ్యాంకు సేవలు రెండు గంటలపాటు నిలిచిపోయాయి, ఈ విషయం తెలుసుకున్న స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య, ఘటన స్థలానికి చేరుకున్నారు, అఖిలపక్ష ధర్నాని విరమించాలని ఆయన అన్నారు, అనంతరం ధర్నా విరమించి ప్రజా పార్టీల నాయకులు మాట్లాడుతూ సాగర్ లో కెనరా బ్యాంక్ 45 ఏళ్ల చరిత్ర కలిగిన బ్యాంకు, ఈ బ్యాంకు ద్వారా పట్టణ ప్రజలకురైతులకు, గ్రామీణ ప్రజలకు, పెన్షనర్లకు, అనేక సేవలందించారు, ఈ బ్యాంకు ను హాలియాకు తరలించడం



ద్వారా సాగర్ ప్రజలకు15 వేల ఖాతాలు, 2300 బంగారు రుణ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్, పెంచనర్లకు, అనేక ఇబ్బందులు, ఇబ్బందులు, కలిగే అవకాశం ఉంది కాబట్టి నాగార్జునసాగర్ ప్రజలకు ఈ కెనరా బ్యాంకు అందుబాటులో ఉంచేలా బ్యాంకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా పార్టీల నాయకులు, సంఘాల నాయకులు కోరుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సాగర్ అన్ని పార్టీల నాయకులు, బ్యాంకు ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేసిన బుసిరెడ్డి

*పెద్దవూర ఆగస్టు 4 ప్రభాతవార్త*



గ్రామాల్లో వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ప్రతి పల్లె, తండా మరియు అన్ని గ్రామాలు నేను తిరిగాను. ప్రజలు పడుతున్న బాధలను చూశానన్నారు. ఇప్పటి వరకు మన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 12రకాల సంక్షేమ కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. అలాంటి సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేయడం కూడా ఒకటన్నారు. ప్రతి వర్షాకాలంలో వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలు ప్లాస్టిక్ కవర్లలో లంచ్ బాక్స్ లు పెట్టుకొని పోవడం నేను చూశాను అన్నారు. వారు ఆ ప్లాస్టిక్ కవర్ ని సంవత్సరాలు వాడుతున్నారు. దాని వలన అంటురోగాలు, పలు రకాల వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక్కోసారి ఆ ప్లాస్టిక్ కవర్ ని పొలాల్లో వేస్తున్నారు. ఆ ప్లాస్టిక్ కవర్స్ పొలాల్లో పేరుకుపోయి రైతులకు ఇబ్బంది కలుగుతుంది. దాని వల్ల రైతులకు దిగుబడి కూడా తగ్గుతుంది. ప్లాస్టిక్ ని నిర్మూలిద్దాం అనే సదుద్దేశంతో ఈరోజు మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, పసుల ప్రసాద్, సల్లా అంజిరెడ్డి, చిమట శంకర్, శివ, మాజీ సర్పంచ్ కొట్టె బాలయ్య యాదవ్, షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల కోటేష్, పాలోజు రమేష్ చారి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, పాశం శ్రీనివాస రెడ్డి మరియు మహిళా రైతు కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల స్థాయి అధికారులకు ఆదేశం

**గుర్రంపోడు మండలం ఆగస్టు 04, ప్రభాతవార్త:** సోమవారం ఆమె గుర్రంపోడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. ముందుగా లబ్ధిదారులు బేస్మెంట్ వేసుకునేలా ప్రోత్సహించాలని, బేస్ మెంట్ స్థాయి నుండి పురోగతి పెంచుతూనే లేంటల్ స్థాయికి, ఆ తదుపరి పూర్తిస్థాయిలో నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు మంజూరైన అత్యంత నిరుపేదలు, ఇండ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి జాబితా పంపించాలని, వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా ఋణమందించే బాధ్యత ఏపీ, ఏ పి ఓ లు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎక్కడైనా ఇసుక, లేబర్ సమస్య ఉంటే తక్షణమే తహసిల్దార్ తో మాట్లాడి



సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు . మండలానికి మంజూరైన ఇండ్ల పురోగతి విషయంలో ఆర్డిఓ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డిని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# పేదలకు సొంత ఇంటి కలే కాంగ్రెస్ లక్ష్యం

*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 4*



ఎర్రబెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కలే కాంగ్రెస్ లక్ష ్యం అన్నారు. ఇందిరమ్మ ఇంటిని త్వరగా పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, నర్సింగ్ విజయకుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి, శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి శేఖర్ రెడ్డి, పుట్ట మధుసూదన్ రెడ్డి, జానయ్య, మెరుగు శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు.

*హాలియా ప్రభాతవార్త ఆగస్టు 4*

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం లో తల్లి పాలు వారోత్సవాల లో భాగంగా సోమవారం అంగన్వాడి కేంద్రంలో సీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్ వైజర్ సరిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన విధంగా పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం టీచర్ జానపాటి శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీ, ఎ.ఎన్.ఎం. షేక్ గౌస్యా, ఆశా ఐలావతి, తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పర్యాటక శాఖలో విధులు నిర్వహిస్తూ ఎన్ ఎం ఆర్ ఉద్యోగి గుండెపోటుతో మృతి,

### శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నాగార్జున సాగర్. ప్రభాతవార్త ఆగస్టు 4** తెలంగాణ పర్యాటక శాఖ బోటింగ్ సెక్షన్ లో, జనరల్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తూ ఉండగా, ఎన్, ఎం, ఆర్, ఉద్యోగి పెరిక శ్రీను గుండెపోటుతో మృతి, చెందారు, ఆదివారం నాగార్జునసాగర్ తెలంగాణ టూరిజం లాంచి లో జనరల్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.ఎం.ఆర్ ఉద్యోగి శ్రీను (44) విధి నిర్వహణలో ఉండగా ఆయనకు సాయంత్రం ఐదు గంటల సమయంలో హఠాత్తుగా ఎడమ భాగంలో నొప్పి సంభవించింది, తన తోటి సిబ్బందికి తెలియ పరిచారు, వెంటనే సిబ్బంది స్థానిక హాస్పిటల్ కి తరలించారు, వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి హార్ట్ ఎటాక్, గా గుర్తించారు, అక్కడికక్కడే హార్ట్ ఎటాక్ సంభవించడంతో మరణించారని వైద్యులు, వెల్లడించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సాగర్ టూరిజం లాంచి లో పదమూడు వేల, చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించేవారు, ఆయన హఠాత్తుగా మరణించడంతో వారి కుటుంబం శోక చంద్రంలో మునిగింది, ఇప్పటికే ఎన్ఎంఆర్ గా విధులు నిర్వహిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులతో, కుటుంబాన్ని పోషించేవారు, వారి ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు, విధి నిర్వహణలో ఉండగా శ్రీను మృతి చెందడంతో పర్యాటక శాఖ ఉన్నత అధికారులు, వారి కుటుంబానికి భరోసా కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

*చింతపల్లి ఆగష్టు 4 ప్రభాత వార్త :*



విద్యుత్ ఘాతంకంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల పరిధిలోని హోంమంతాలపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. హోంమంతాలపల్లి గ్రామానికి చెందిన హనుమంతు వెంకటయ్య వ్యవసాయపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో మేత మేసేందుకు వెళ్లిన ఎద్దు తన వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే ప్రాణాలను వదిలింది. మృతి చెందిన ఎద్దు విలువ రూలక్ష వరకు ఉంటుందని తెలిపాడు. ప్రభుత్వం అదుకోవాలని రైతు కోరాడు.

# నాగార్జునసాగర్ తెలంగాణ లోకాయుక్తకు ఘనంగా స్వాగతం

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఆగస్టు 4** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తికి ఏ.రాజశేఖర్ రెడ్డికి రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సోమవారం నుండి రెండు రోజులు పాటు పలు కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఆయన స్థానిక విజయ విహార్ అతిధి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వీరితోపాటు స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐలు ముత్తయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# రీల్ హీరో లను కాదు రియల్ హీరోలను ఆదర్శంగా తీసుకోవాలి..

*.కోదాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

విద్యార్థులు రియల్ హీరోలైన తల్లిదండ్రులు, టీచర్లు, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మానవ జీవితంలో విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని



దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీల ఉద్యమానికి సకజనులూ సహకరించాలి

*కోదాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న బీసీల ఉద్యమానికి సకలజనులు సహకరించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం స్థానిక బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎలాగైతే సకల జనులు ఐక్యమై ప్రపంచం నివ్వెర పోయేలా సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్నట్లుగానే, బీసీలు న్యాయమైన రాజకీయ వాటా కోసం చేస్తున్న ఈ పోర్నాట లో కూడా సకలజనులు మద్దతు ఇచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాలని, ముఖ్యంగా ఎస్సీలు, ఎస్టీలు ఉద్యమానికి వెన్నుముకగా నిలిచి ముందుకు నడిపించాలని, బీసీలు చేసిన ఉద్యమానికి



మందకృష్ణ మాదిగ తన సంపూర్ణ మద్దతు ఇప్పటికే ప్రకటించి ఉన్నారని, అదేవిధంగా గిరిజనులు కూడా ఉద్యమానికి ఊతమివ్వాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఒక రాజకీయ పార్టీ జాతీయ స్థాయిలో అడ్డంకిగామారిన విషయాన్ని సకల జనులు గమనించాలని, ఆ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సంసిద్ధం కావాలని ఆయన ఉద్బోధించారు. చిత్తశుద్ధితో ప్రజలు ఏ ఉద్యమం చేసినా ఇంతవరకు అపజయం పొందలేదని, ఇది చరిత్ర చెబుతున్న సత్యమని, బీసీ ఉద్యమాల్ని అడ్డం పెట్టుకొని ఎన్నో పదవులు అనుభవించిన వారు ఇప్పుడు అధికార పార్టీలో చేరి బీసీల పట్ల చిత్తశుద్ధితో పోరాటం చేయలేక కేవలం పత్రిక ప్రకటనలకు పరిమితమైన వారికి బీసీలు తగు గుణపాఠం చెప్పే రోజు వస్తుందన్నారు. సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి ,జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పుతల శ్రీనివాస్, యువజన విభాగం నాయకులు పరికే భరత్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే లతీఫ్, మహిళా విభాగం నాయకురాలు సావిత్రి విజయ పాల్గొన్నారు.




## ఒలింపియాడ్ పరీక్ష పై అవగాహన

*నడిగూడెం, ఆగస్టు 4, ప్రభాతవార్త:*



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ లో 6 వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు సిఎస్సి ఒలంపియాడ్ ఎగ్జామ్ కు సంబంధించి అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సిఎస్సి మేనేజర్ చరణ్ మాట్లాడుతూ ఎగ్జామ్ ఆన్లైన్లో ఉంటుందని, మూడో తరగతి నుండి 12వ తరగతి వరకు రాయవచ్చు అని అన్నారు.ఈ ఎగ్జామ్ రాయడం తో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తెలివితేటలు వారి నైపుణ్యం తెలుస్తుందని పాస్ అయిన వారికి సర్టిఫికెట్ తో పాటు సిఎస్సి ద్వారా స్కాలర్షిప్ కూడా వస్తుందని ,భవిష్యత్తులో రాయబోయే కాంపిటీటివ్ ఎగ్జామ్ కి ఒక మోడల్ గా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశవాపురం సిఎస్సి సెంటర్ నిర్వాకుడు మేకల నాగరాజు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పద్మనాభ రెడ్డి.



*కోదాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :*

ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు, పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయపోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు అని వారి సేవలను కొనియాడారు. ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా తన గళాన్ని వినిపించి బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు, కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం, సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, శరత్ బాబు, యశ్వంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్,వెంకన్న, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ క్లాత్,రెడీమేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



*చౌటుప్పల్, ఆగస్టు ప్రభాతవార్త*

చౌటుప్పల్ క్లాత్, రెడీమేడ్ అససియేషన్ కార్యవర్గ సమావేశం సోమవారం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ సన్నిదానంలో జిల్లా చంద్రయ్య అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షరినగా కర్నాటి శ్యాంప్రసాద్, కార్యదర్శిగా సుంకి గణేష్, కోశాధికారిగా మసరం యాదగిరిలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శిగా పున్న రామకృష్ణ, గౌరవ సలహాదారులుగా గోశిక స్వామి, తడక నర్సింహా, పున్న సత్యఆనారయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా భిక్షంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా నియమితులైన శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కరోనా తర్వాత వ్యాపారంలో సమతుల్యత లోపించి వ్యాపారం చేయలేని దుస్థితిలో క్లాత్ వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. చేనేత, క్లాత్ అండ్ రెడీమేడ్ వస్త్రాలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిఎస్టిని ఎత్తివేయాలన్నారు. సమావేశంలో వస్త్ర వ్యాపారులు లగ్గోని శ్రీనివాస్, ఉప్పల లింగస్వామి, గోశిక కరుణాకర్, గోశిక పాండు, దేవరపల్లి గణేష్, జిల్లా శంకర్, పొట్టబత్తిని రవి, లోక వష్ణు, దొంత మల్లేశం, ఇమ్మడి కిషోర్, ములుగు లక్ష్మయ్య, ఉబ్బు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ

*నడిగూడెం, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

ఒంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ జిల్లాలో నత్త నడకన సాగుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో ఏఈఓ ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వ్యవసాయ భూములు కలిగి ఉన్న వారందరికీ తెలియపరిచారు. అయినప్పటికీ ఫార్మర్ రిజిస్ట్రీకి ముందుకు రావడంలేదని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు బయాందోళన చెందుతున్నారు. జూన్ మాసంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభించారు. రెండు మాసాలుగా కొనసాగుతుంది. ఇప్పటివరకు కేవలము 45 శాతం మాత్రమే రిజిస్ట్రీ జిల్లావ్యాప్తంగా అయినట్లు అధికారులు అంటున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఫార్మర్ రిజిస్ట్రీకి ముందుకు రావడం లేదు. కొందరు ఇతర రాష్ట్రాలలో ఉంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం తమకేదైనా ఇబ్బంది కలుగుతుందేమోనని సంకోచిస్తున్నారు. ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయని కారణంగా రిజిస్ట్రీ చేయించుకునేందుకు ముందుకు రావడంలేదని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు వస్తాయని ఆశించిన వారికి నిరాశ ఎదురయింది. వ్యవసాయ శాఖ అధికారులు ఫార్మర్ రిజిస్టర్ పై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నప్పటికీ నత్త నడకన సాగుతుంది.

## చిన్నారులకు తల్లిపాలు ఆరోగ్యకరం

*మునగాల ఆగస్టు 4 ప్రభాతవార్త*

చిన్నారులకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరమని అంగన్వాడి సూపర్వైజర్ బెజవాడ సరిత అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 4 నందు నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల అవగాహన సమావేశం నిర్వహించారు. తల్లిపాలలో ఎన్నో పోషక విలువలు బిడ్డకు అందుతాయని తద్వారా చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తవని, పుట్టిన ప్రతి బిడ్డకు గంట తర్వాత నుండి ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. రెండు సంవత్సరాల వయసు వరకు చిన్నారులకు తల్లిపాలు పట్టించడం అత్యవసరమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బారింతలకు గర్భిణీ స్త్రీలకు అందించే ఉచిత పాలు, గుడ్లు పౌష్టికాహార సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనిఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, మాణిక్యం, ఎల్లమ్మ, మన్నెమ్మ , రూప,కమల పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 4, ప్రభాతవార్త*

:బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుకుంటున్న విద్యార్థులకు, పూర్తి చేసిన వారికి నేటికీ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయలు బకాయి ఉందన్నారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆయా కాలేజీల్లో పొందాలంటే యాజమాన్యాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులే ఫీజు రియంబర్స్మెంట్ పైకం చెల్లించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. గత మూడు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. విచారంగా అభివృద్ధికి ప్రభుత్వము సరిపడా బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని కిషోర్ కోరారు.

## ఎంపిక చేసిన లబ్ధిదారులకే ఇండ్లు కేటాయించాలి



*భువనగిరి రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త :*

భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సింగన్నగూడెం లో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డ్రా ద్వారా ఎంపిక చేసిన 444 మంది లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పర్యటించి గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులలో మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పడం సిగ్గుచేటు అని, పట్టణంలో కమిటీల పేరుతో ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకొని బిల్లులు ఇప్పిస్తామని చెప్పినట్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులకు డబ్బులు వచ్చే విధంగా ఇళ్లను మార్పులు చేర్పులు చేస్తారా అని ఎద్దేవా చేశారు. ఏ ఒక్క లబ్ధిదారున్ని మార్చినా రానున్నరోజుల్లో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నాణ్యతలేని పనులను పరిశీలించి పలు చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, పెంట నరసింహ, కాజా అజీముద్దీన్, తుమ్మల పాండు, తాడం రాజశేఖర్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, బర్రె రమేష్, ఎన్నబోయిన జాంగిర్, కొలుపుల నాగరాజ్, రహీం, ఇస్మాయిల్, ముజీబ్, అంజద్, పెంట నితీష్, నాగారం సూరజ్, యాస సంతోష్, సైదులు, ఇండ్ల శ్రీను, చిన్న, బురానుద్దీన్, మనీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు..

## పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



ఈనెల 8న పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం మండల శాఖ తరపున బీబీనగర్ మండల కేంద్రంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాటం చేసిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పండుగ సాయన్న కేవలం భౌతికదోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించారని ఆయన అన్నారు. సాయన్న వారసత్వాన్ని కేవలం జయంతి నాడు గౌరవించడంలో కాదు, ఆయన కలల తెలంగాణ లో నిజం చేసే దిశగా బీసీలు, బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు.బీసీలు తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం సంఘటితమవాలని, రాజకీయ తలంపులకోసం కాకుండా, సామాజిక న్యాయ సాధన కోసం పండుగ సాయన్న జయంతిని ఆగస్ట్ 08 వ తేదీనా గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కనకపోయిన గోపాల్ ముదిరాజ్, కొర్ని పాండు ముదిరాజ్, ఆరుముల్ల జహంగీర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, సార నరసింహ ముదిరాజ్, గుండెగాల్ల అశోక్ ముదిరాజ్,, ఎర్రోళ్ల బాలరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి స్మశాన వాటికలను పరిరక్షించాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త :*

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటికలను కబ్జా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్మశాన వాటికల పరిరక్షణ జిల్లా కమిటీ అధ్యక్షులు పెంట నర్సింహ్మ ముదిరాజ్ మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ముదిరాజ్ కులస్థుల సమాధులను తొలగించి చదును చేస్తున్నానని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ ఎనబోయిన జహంగీర్, సాధు విజయ్, గొర్రెంకల శివశంకర్, ఇట్టబోయిన గోపాల్, ఉడత భాస్కర్, దుగ్యల రవి,షాగంటి నర్సింహ, 



గడిల ప్రభాకర్,గుర్రాల మల్లేష్, పెంట నితీష్, తుమ్మల నగేష్,పెంటబోయిన నాగరాజు,బాలరాజు,కొల్పుల హరినాథ్, ఇండ్ల శ్రీను, ప్రవీణ్ ,ముదిరాజు నాయకులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కల సహకారం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. సోమవారం మండలంలో ని ఉత్తటూరు గ్రామానికి చెందిన ఆదిమల్ల సుజాత ప్రతాప్ ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే వీరేశం దంపతులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో మొట్టమొదటిగా ఉత్తటూరులోనే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభమైనట్లు, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎం.డి రేహా న్, పున్న జగన్మోహన్, వనం చంద్రశేఖర్, ఎండి జమీరుద్దీన్, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలు

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి పి ఎన్ పి. వర్గీస్, మెడికల్ సూపరెడెంట్ డాక్టర్ అభిషేక్ జగదీష్ చండే అరోరా, అకాడమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్ నిర్దేశంతో ఈనెల 1వ తేదీ నుండి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే సోమవారం తల్లిపాలు ఇవ్వడం కౌన్సిలింగ్ వర్క్ షాప్ లు నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో 60 మంది నర్సింగ్ అధికారులు పదిమంది పీడియాట్రిక్ నివాసితులు పాల్గొన్నారు. తల్లిపాలు ఇచ్చే పద్ధతులు పరిశీలన తదితరంశాలపై ఈ వర్క్ షాప్ లో వివరించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్స్ హెచ్వోడి డాక్టర్ సిబకబ్రత్త పట్నాయక్, ఓబీజీ హెచ్ ఓ డి ప్రొఫెసర్ డాక్టర్ నబ్నీత పట్నాయక్, ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్ రావు, డాక్టర్ టి. లతా తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే గౌరవం

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



చదువుతోనే గౌరవం విజ్ఞానం పెరుగుతుందని రాష్ట్ర వైయోజన విద్య డైరెక్టర్ డాక్టర్ జి. ఉషారాణి స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు ఉన్నత పాఠశాలలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ప్రభావవంతమైన బోధన కోసం సూచించబడిన బోధనా అభ్యాస ప్రక్రియను మెరుగుపరచడానికి మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో మోసపోకుండా ఉండేందుకు చదువు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జి. ఉమాదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడల సాధనను ప్రోత్సహించాలి

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

క్రీడల సాధనను ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల జరిగిన జిల్లా జూడో పోటీల్లో విజేతలకు జూడో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల సాయికుమార్ ఏర్పాటుచేసిన క్రీడా సామాగ్రి, డ్రెస్సులను సోమవారం గోలి పింగల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో గెలుపొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు షేక్ పర్వేజ్, ఉపాధ్యక్షులు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సోహెల్, ఉపాధ్యక్షులు చింతల బాలకృష్ణ, మంచాల రాకేష్, టెక్నికల్ చైర్మన్ గుమ్ముల రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి ఆకుల కిషోర్, కసగొని ఉదయ్ కృష్ణ, కార్యవర్గ సభ్యులు మధు, మోహన్, లింగారెడ్డి, నిఖిత, ఆకాంక్ష, జిల్లా కోశాధికారి బూరుగుపల్లి రిత్విక్ సాగర్, ఆర్గనైజర్స్, మాంటిసోరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు లహరి చందన, సేవాదళ్ అధ్యక్షులు ఎం డి. మోహిన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెగా గ్యాస్ యాజమాన్యం

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

ఇంటింటికి గ్యాస్ పేరుతో ప్రజల ప్రాణాలతో మెగా గ్యాస్ యాజమాన్యం చెలగాటమాడుతుందని బిజెపి జిల్లా యువ మోర్చా రాష్ట్ర నాయకులు పొట్ట నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన బీబీనగర్ పట్టణ కేంద్రం తో పాటు, కొండమడుగు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పైపులను రోళ్లపై పెట్టడంతో పాదాచార్లకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నదని అన్నారు. మెగా గ్యాస్ కంపెనీ వేస్తున్న పైపులైన్ గత రెండు మాసాలుగా రోడ్లపైనే పెట్టడంతో రాత్రివేళ వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. గత రెండు నెలల నుండి పైపులు రోళ్లపైన పెట్టడంతో ప్రమాదాలకు లోనై గాయాల పాలయితున్న సంఘటనలు నెలకొన్నాయని తెలిపారు. గోతి తీసి పైపులను వేయకుండా రోడ్లపైనే పైపులు నెలల తరబడి పెట్టడంతో ఎంతో ఇబ్బందికరంగా ఉందని దీనిపై అధికారులు స్పందించి మెగా గ్యాస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులు పైప్ లైన్ వేసిన వెంటనే దానిని భూమిలో పెట్టే విధంగా చర్యలు తీసుకునే విధంగా మెగా గ్యాస్ కంపెనీని ఆదేశించాలని అధికారులను కోరారు.

# చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

**..చెరువులు నిండుగా ఉంటే జీవజాతులకు సంతోషం**

**..కబ్జాలను పరిశీలించడానికి కంప చెట్లలో ప్రయాణం**

**..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి**

*మునుగోడు ఆగస్టు 04 ప్రభాత వార్త*

మునుగోడు నియోజకవర్గంలో చెరువు లను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హెచ్చరించారు. చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుందన్నారు... సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు.. 395 ఎకరాలు ఉన్న మునుగోడు



పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ పెద్ద చెరువును, చెరువు కట్ట ను, అలుగును పరిశీలించారు.. తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించారు... రెవిన్యూ రికార్డుల ప్రకారం రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు... మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలన్నారు.. చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు.. చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు.. చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు..ఈ పరిశీలనలో స్థానిక నాయకులతో పాటు మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, మునుగోడు ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డిఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల ఆరోగ్యం ముఖ్యం..కల్తీ చేయొద్దు

**కల్తీ నూనె, కల్తీ పాలు, కల్తీ పదార్థాలు మునుగోడు లో ఉండొద్దు**

**స్వీట్ షాప్ లో వాడుతున్న నూనెను పరిశీలించిన కోమటిరెడ్డి**

*మునుగోడు ఆగస్టు 04 ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని పలు షాపులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల ఆరోగ్యమే ముఖ్యం..కల్తీ చేయొద్దు అంటూ షాపు యజమానులను హెచ్చరించారు. తదనంతరం స్వీట్ షాప్ లోకి వెళ్లి సమోసాల తయారీ స్వీట్ల తయారీకి ఎటువంటి నూనె వాడుతున్నారని నూనె ప్యాకెట్లను పరిశీలించారు.. అవి ఎక్కడ నుండి తీసుకొస్తున్నారు ఎన్నిసార్లు వాడుతున్నారు రీసైకిలింగ్ చేస్తున్నారా విషయాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రతి షాపులో కల్తీ పాలు కల్తీ పదార్థాలు కల్తీ నూనెలు విక్రయిస్తున్నారని విషయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని స్థానిక అధికారులను ఆదేశించారు... కల్తీ పదార్థాల వల్ల ప్రజలందరూ అనారోగ్యాల పాలవుతున్నారని 90 శాతం రోగాలకు కల్తీనే ప్రధాన కారణమని కల్తీనిని నిర్మూలించాల్సి న అవసరం బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. పూలమ్మితే ఎంత వస్తుంది, చాయ్ వ్యాపారం బాగా నడుస్తుందా అంటూ స్థానికుల జీవనశైలి పరిశీల మునుగోడు పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తాలో మార్నింగ్ వాక్ చేస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



కొంతసేపు హడావుడి చేశారు . రాజస్థాన్ టీ స్టాల్ వద్ద ఆగి స్థానికులతో కలిసి టీ తాగారు.. చాయిలో ఎటువంటి పాలు వాడుతున్నారు టీ పౌడర్ ఎక్కడినుండి తీసుకొస్తున్నారు. చాయ్ వ్యాపారం ఎలా నడుస్తుందనే విషయాలపై ఆరా తీశారు.. స్వయంగా కార్యకర్తలకు టీ అందించారు.. పక్కన పూలమ్మే యువతి వద్దకు వెళ్లి ప్రతిరోజు పూలమ్మితే ఎంత వస్తుందని అమ్మ నాన్న ఏం చేస్తారని వాళ్ళ జీవనశైలిని పరిశీలించారు..

# శారీరక మానసిక ఎదుగుదలకు హాస్టల్ వార్డెన్ బాధ్యత గా ఉండాలి

**.ఆహారం నాణ్యత విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

**విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

**హాస్టల్ వార్డెన్‌ల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

*మునుగోడు ఆగస్టు 04 ప్రభాత వార్త*

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు ప్రతి ఒక్క హాస్టల్ వార్డెన్ కంకణ బద్ధులై పని చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ ఎస్టీ వసతి గృహాల వార్డెన్ లతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.. వసతి గృహాల భవనాల పరిస్థితి, మౌలిక సదుపాయాల స్థితి, విద్యార్థిని విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు... విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం మెస్ చార్జీలు



పెంచిన తర్వాత ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు.. భవిష్యత్ తరాలను తయారు చేసే గురుతర బాధ్యత వసతిగృహాల వార్డులపై ఉందని ప్రతి అధికారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకొని కమిట్మెంట్తో పని చేయాలని సూచించారు. ప్రతి హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వార్డెన్ ల ద్వారా తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే ప్రాధాన్యత పనుల వారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. ప్రభుత్వం తరఫున మంజూరు చేయించి చేసే పనులతో పాటు, సత్వరం ఉపయోగంలోకి వచ్చే పనులను చేయిస్తానన్నారు.. మొదటి ప్రాధాన్యత పనుల్లో త్రాగునీరు టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం, దోమలు రాకుండా మెష్ లు సరిగ్గా లేనిచోట వెంటనే కల్పిస్తామన్నారు.. హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న డైరెక్ట్ గా నాకు గాని నా సిబ్బందికి గాని ఫోన్ చేసి సహాయం



తీసుకోమన్నారు... విద్యార్థుల ఆరోగ్య మిషన్లో అప్రమత్తంగా ఉండాలని తరచుగా విద్యార్థులకు హెల్త్ చెకప్ లు చేయించాలని సూచించారు.. ప్రతి విద్యార్థికి సి బి పి(ద్ద్భ్ల్హ ఠ్ద్భ్ల్హ ష్ట్భ్ల్హ) పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలన్నారు.. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థిని విద్యార్థుల బరువును చూడాలని ఎదిగే వయసు కావడం వల్ల సరిపడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు... ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్, చండూరు మండలంలోని ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్స్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, నాంపల్లి మండలంలోని ఎస్సీ బాయ్స్ ఎస్ సి గర్ల్స్ హాస్టల్స్, గట్టుప్పల్ మండలంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్, మర్రిగూడ మండలంలోని ఎస్టీ ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్ల వార్డెన్లు పాల్గొన్నారు..

# తల్లిపాల వారోత్సవాలు

*మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:*

మర్రిగూడ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులోభాగంగా 6నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతను గరించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, శ్రీలత, ఏఎన్ఎం అరుణ, ఆశాలు, అంగన్వాడీ టీచర్ రమాదేవి, తల్లులు ,చిన్నారులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ తోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం



*..ఆలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త*

కాంగ్రెస్ తోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమవుతుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.. 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ మూడు రోజులపాటు చలో ఢిల్లీ కార్యక్రమం రూపొందించి సోమవారం ప్రత్యేక రైలు కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్తున్న సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లు ఆలేరులో ఆగారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ. బీసీ గొంతుక రాహుల్ గాంధీ నినాదమని5,6,7, తేదీలలో ఢిల్లీలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించడమే లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ పార్టీల కు అతీతంగా సహకరించాలని కోరారు. పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్ పై బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, మైనార్టీలను పక్కకు పెట్టాలని అంటున్నారని, గుజరాత్ లో మైనార్టీలను పక్కకు పెట్టలేదని ప్రశ్నించారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందని, 42 శాతం రిజర్వేషన్ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, 6 వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, జహంగీర్, అజయ్ పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్‌దారులు,వికలాంగుల కమీటీలు



*మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలం లెంకలపెల్లి, ఎరుగండ్లపల్లి గ్రామాల్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేతరి రాములు ఆధ్వర్యంలో సోమవారం చేయూత పెన్షన్‌దారులు, వికలాంగుల కమీటీలు వేశారు. కమిటీలో అధ్యక్షుడుగా, గొట్టిముక్కునేను గౌరవాధ్యక్షుడుగా గ బోడ అంజయ్య, ఉపాధ్యక్షురాలుగా నకిరేకంటి మల్లమ్మ, కార్యదర్శిగా వరికుప్పల సుగుణమ్మను నియమించారు. ఎరుగండ్లపెల్లి వికలాంగుల అధ్యక్షునిగా సిలువేరు సత్తయ్య, ఉపాధ్యక్షుడుగా మారగోని రాములు, ప్రధాన కార్యదర్శిగా గాదె లక్ష్మయ్యలను నియమించారు.

కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు, మునుగోడు ఇన్చార్జ్ మేడి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ హాజరై మాట్లాడారు. ఆగష్టు 13న ఎల్బీ స్టేడియంలో జరిగే వికలాంగుల మహాగర్జనకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొంత దశరథ, ఉపాధ్యక్షుడు పున్నం ఆంజనేయులు, నరసింహగౌడ్, నవీన్, గుంటూరు శ్రీకాంత్, కాటగోని నరేష్, పోలా కావేరి, సిలువేరు సత్తయ్య, మారగోని రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ బాబోయ్ చెరువు..!!

ఇనుపాముల అండర్ పాసింగ్ బ్రిడ్జి కింద నడవాలంటే భయపడుతున్న గ్రామ ప్రజలు..!!

గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న పలు గ్రామ ప్రజలు..!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 4** కేతేపల్లి మండలం ఇనుపాముల అండర్ పాస్ బ్రిడ్జి కింద వర్షాకాలము వస్తే చెరువులాగాకనిపిస్తుందిఖమ్మం, సూర్యాపేట, హైదరాబాదు, వెళ్లే మార్గము అండర్ పాస్ కింద బస్సులు ప్రయాణం చేస్తున్నారు, ఇనుపాముల గ్రామం నుండి నిత్యం ఎక్కువగా ఎక్కువ రద్దీగా ఉండే ప్రాంతము ఇను పాముల నుండి నకిరేకల్, బండపాలెం,కొండకిందిగూడెం,చెరుకుపల్లి,భీమారం,పలు గ్రామాలు,గ్రామాల నుండి రైతులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ప్రయాణం చేయాలంటేప్రాణాలు



అరిచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుంది, రాత్రి వేళలో నిత్యం ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయి, వాహనదాల్లు ఎదురుగా రావడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి, అండర్ పాస్ నిర్మాణం గురించి గతంలో ఎన్ని ఫిర్యాదులు చేసిన కూడా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నరు, అండర్పాస్ బ్రిడ్జి కింద నీరు నిలువ లేకుండా చూడాలని, రాత్రి వేళలో వీధిలైట్లు లేక, కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారు, జిఎంఆర్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది,అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

*డిండి, ఆగష్టు 4, ప్రభాతవార్త,*



గ్రామ పరిపాలన ప్రభుత్వ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తవక్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు విధులకు హాజరు కాకుండా నిరక్ష ్యం వహిస్తున్నారని వారు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని వారు హెచ్చరించారు. విధులకు హాజరు కాని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నల్లబోతుల మహేష్, కార్యదర్శిగా గోద మహేష్, కోశాధికారి మహమ్మద్ షమీద్, ఉపాధ్యక్షులు గంట శేఖర్,సహాయ కార్యదర్శిగా ఎండి ఆదిల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, మిద్దె సందీప్, మహమ్మద్ ఈసా, చెనమోని గణేష్, నూనె మల్లేష్, నారిమల్ల కిరణ్, యాతం సైదులు, మీనుగా నవీన్, కడారి జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ సెలక్షన్ ట్రయల్స్ లో పాల్గొంటున్న ఫుట్బాల్ తేజం

చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ క్రీడాకారుడు రాచూరి వెంకట సాయి

**నల్గొండ టౌన్ ఆగస్టు 04, ప్రభాతవార్త:** ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ సెలక్షన్ ట్రయల్స్ లో దక్షిణ భారతదేశం నుండి పాల్గొంటున్న ఒకే ఒక్కడు చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ క్రీడాకారుడు రాచూరి వెంకట సాయి అని జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. నల్గొండ కీర్తిని దేశవ్యాప్తంగా మార్మో గిస్తున్న చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ ప్లేయర్ రాచూరి వెంకట సాయి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫుట్బాల్ క్లబ్ లలో ఒకటైన



కలకత్తా ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ ఎంతో ప్రతిభావంతమైన ఫుట్బాల్ ప్లేయర్స్ ను గుర్తించే టాలెంట్ ప్రోగ్రాం జూలై 25వ తేదీ నుండి ఆగస్టు15 వరకు కలకత్తాలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దక్షి ణ భారతదేశము నుండి మన నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన రాచూరి వెంకటసాయి ఒకే ఒక్కడు టాలెంట్ హంట్ సెలక్షన్ ప్రక్రియలో పాల్గొనడం మన నల్లగొండ జిల్లాకే ఎంతో గర్వకారణమని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాగిరిబాబు తెలిపారు. గతంలో 3సార్లు జాతీయ స్థాయి పోటీల్లో మరియు యూత్ లీగ్ పోటీల్లో పాల్గొనడమే కాకుండా ఇటీవల గిజు9 ఛానల్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఫుట్బాల్ టాలెంట్ హంట్ ప్రక్రియలో పాల్గొన్న 10వేల మందిలో కూడా దక్షిణ భారతదేశం నుండి అత్యద్భుతమైన ప్రదర్శన ద్వారా ఒకే ఒక్కడుగా ఎంపికై యూరోపియన్ ఆస్ట్రియా దేశంలో నిర్వహించిన ఫుట్బాల్ ప్రత్యేక శిక్షణ శిబిరంలో కూడా పాల్గొని సాక్షాత్తు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా కలవడం కూడా జరిగిందని తెలియజేస్తూ, జిల్లాలలో కూడా ఫుట్బాల్ క్రీడా వ్యాప్తికి సంపూర్ణ సహకారాలు అందిస్తున్న తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రీగి మహి, అధ్యక్షులు మహమ్మద్ రఫత్ అలీ, ప్రధాన కార్యదర్శి బిశి ఫల్గుణ లకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం....

సిడిపిఓ సక్కుబాయి

**చింతపల్లి ఆగస్టు 4ప్రభాత వార్త :** పుట్టిన నాటి నుంచి తల్లి పాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కర మని చనుబాలకు మించిన ఔషధం మరొకటి లేదని తల్లిపాలపై అవగాహన కల్పిం చేందుకు వారోత్స వాలు నిర్వహిస్తున్నా మని సిడిపిఓ సక్కుబాయి తెలిపారు.



సోమవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్, రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమన్ని,అదే విదంగా తీదేడు గ్రామంలోని 3వ అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా సక్కు భాయ్ హాజరై మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడంపై అవగాహన కలిగి ఉండా లన్నారు. అవగాహన లోపాలతో శిశువులకు ముర్రుపాలు పట్టించడంలో తల్లులు నిరక్ష్యంల్ల వహిస్తున్నారని అన్నారు. ముర్రుపాలతో శిశువుకు వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. సంవత్సరం వరకు తల్లులు పిల్లలకు పాలు పట్టాలని సూచించారు. దీని వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలిపారు. పిల్లల పట్ల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణులులు తీసుకోవాల్సిన పౌష్టికా హారం గురించి వివరించారు. పిల్లల సంఖ్య ను అంగన్వాడీ లో పెంచే విధంగా కృషిచేయాలని సూచించారు. పిల్లలకి పోషకాలతో కూడిన సమ తుల్య ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ అంజమ్మ, సుగుణ టీచర్లు బాదేపల్లి స్వప్న, పారిజాత,లక్ష్మి, వెంకటమ్మ, స్వప్న, యం ఎల్ హెచ్ పి శిరీష, ఆశ అంజమ్మ, పుష్పలత, పాల్గొన్నారు.

## కట్టంగూరు మండల ఇన్చార్జి తహశీల్దార్ గా యాదగిరి

*కట్టంగూర్, ఆగష్టు 4, ప్రభాతవార్త,*

కట్టంగూరు మండల ఇన్చార్జి తహశీల్దార్గా పి.యాదగిరి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్చార్జి తహసీల్దార్గా పని చేస్తున్న ఎల్.వెంకటేశ్వర్రావు స్థానంలో నకిరేకల్ తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న పి.యాదగిరికి( పూర్తి అదనపు బాధ్యతలు) అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతులు మధ్యవర్తులను సంప్ర



దించకుండా నేరుగా దరఖాస్తులు చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా డీటీ ఫ్రాంక్లిన్ ఆల్బుట్, ఆర్ఐ కుమార్రెడ్డి, కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఏపీఎం గా భాధ్యతలు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఆగష్టు 05:*

తిరుమలగిరి సాగర్ మండల మహిళా సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా రాజేశ్వరి సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు బదిలీపై ఇక్కడ విధులు నిర్వహించిన నర్సింహా బ్లాక్ చింతపల్లి వెళ్లగా అయన స్థానం లో రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. సీసీ లు తంగామణి విజయ్ మండల వి ఓ ఏ లు ఆమెకు పుష్ప గుచ్ఛం అందించి ఆహ్వాణం పలికారు.




## నేడు ఏకాదశి మహాయజ్ఞం

6న ద్వితీయ వార్షిక ఏకాదశి మహాయజ్ఞం పరిసమాప్తం పూర్ణాహుతి

**కట్టంగూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త,** లోక కళ్యాణార్థం స్థానిక శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం లో సంకల్పించిన ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం గత రెండేళ్లుగా నిర్వి ఘ్నంగా కొనసాగుతోంది. ద్వితీయ సంవత్సర ఆఖరి ఏకాదశి మహా యజ్ఞాన్ని ఈనెల 5వ తేదీ మంగళ వారం ఉదయం 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించ నునట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ తెలిపారు. అదేవిధంగా ద్వితీయ



వార్షిక యజ్ఞ పరి సమాప్తాన్ని పురస్కరించుకొని రెండో రోజు ఆరవ తేదీ బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు మహా యజ్ఞం అనంతరం మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. శుభ ఫలితాలను ఇచ్చే ఏకాదశి మహా యజ్ఞం, మహా పూర్ణాహుతి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఈ యజ్ఞంలో కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

## పాటకు పల్లెలే పట్టుగొమ్మలు

గేయరచయిత, గాయకుడు గడ్డం శ్రీను



**చిట్యాల రూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త :** పాటకు పల్లెలే పట్టు గొమ్మలని గేయ రచయిత, గాయకుడు గడ్డం శ్రీను అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'పాట రచన, గానం !! మెళుకువలు' అనే అంశంపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. పాటలు పూర్వ కాలం నుంచే జానపదుల జీవన విధానంలో భాగంగా ఉన్నాయని, సాధారణ పదాలతో ఆసక్తికరమైన గీతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. తగిన భావం, లయతో రచనలు ఉంటేనే ప్రజల్లో ఆదరణ పొందుతాయని తెలిపారు. నిరంతర సాధన వల్ల ఏ రంగంలోనైనా ప్రావీణ్యం సాధించవచ్చని సూచించారు. ప్రతి సమాజానికి సాహిత్యం, కళలు అవసరమని, వీటి ద్వారానే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాను రచించిన 'నను గన్న నా పల్లె తల్లి రా' వంటి కొన్ని పాటలను ఆలపించి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ, శ్రీను రాసిన పాటలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాయని ప్రశంసించారు. 'రెక్క విప్పిన బాల్యం', 'జర్నీ' వంటి కథా సంకలనాలు బాల సాహిత్యంలో పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చాయని గుర్తుచేశారు. ఉనికి సామాజికసాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్ మాట్లాడుతూ తెలంగాణ పల్లె జీవనంలో పాటలకున్న స్థానం అమోఘమన్నారు. ఎందరో గాయకులు, గేయ రచయితలు ఎన్నో పాటలతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని, గడ్డం శ్రీను ఆ వారసత్వాన్ని నిలబెట్టుతున్నారని అన్నారు. అనంతరం గేయ రచయిత శ్రీను, గాయని పద్మలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మేడి శ్రీలత, ఉపాధ్యాయులు పెరుమాళ్ళ ఆనంద్, డి. సూర్యప్రకాశ్, ఎం. నీరజ, పి. చంద్రయ్య, అనీష్ ఫాతిమా, మేడి హంస, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా రంగంలో నూతన శకం రోడ్లు, భవనాలు

సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్ ఆగస్టు 04, ప్రభాతవార్త:** నల్గొండలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో, 22 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించ నున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సోమవారం భూమి పూజ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభ మైందని పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలగాలని లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో, డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు వంటి ఆధునిక హంగులతో, హైటెక్ డిజిటల్ విద్యాబోధనతో నిర్మితమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందం అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ పాఠశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అధికారులు దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, ప్రభాత వార్త, ఆగస్టు 4:** మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లను సవాల్ గా తీసుకొని సందర్శించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, ఇతర ప్రాధామ్య పథకాలకు అత్యంత ప్రాధాన్యత త ఇస్తున్నదని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పథకాలు వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవా లన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ పాఠశాలలను సందర్శించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్య, వైద్యం, స్థానిక పరిపాలన అంశాలలో మండలాల ప్రత్యేక అధికారులది కీలకపాత్ర అని అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు. కాగా ఈ సోమవారం 99 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు సంబంధించిన 43, రెవెన్యూ శాఖకు సంబంధించి 56 పిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్లు జే.శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు ,డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

# ఆగష్టు 5న నల్లగొండ కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి

యూ ఎస్ పీ సీ నల్లగొండ జిల్లా స్టీరింగ్ కమిటీ పిలుపు

**నల్లగొండ, ప్రభాత వార్త, ఆగస్టు 4 :** ఆగష్టు 5న నల్లగొండ కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని యూ ఎస్ పీ సీ నల్లగొండ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టిఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన యూ ఎస్ పి సి స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ వెంకటేశం, వెంకులు, రత్నయ్యలు మాట్లాడారు. రాష్ట్రంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ ఎస్ పీ సీ) ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం కై అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ని తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 25 ను సవరించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలనీ, ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్ లోడ్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించా లన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ కోరారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలనీ, సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి డిఇఓ, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ,డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలనీ, నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈవో పోస్టులు నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలనీ, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు. బిఈడి, డిఈడి అర్హతలు ఉన్న ఎస్జీటీ లందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలన్నారు. అప్గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయి నందున జీవో 2, 3, 9, 10 లను రద్దుచేసి జీవో 11,12 ల ప్రకారం ఎస్ జి టి/ఎల్ పి/పి.ఈ టి లకు కామన్ సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలనీ కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలనీ, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగు లకు మినిమం బేసిక్ పే అమలు చేయాలనీ, మోడల్ స్కూల్స్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. మోడల్ స్కూల్స్, గురుకుల, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 01జూలై 2023 నుండి అమలు చేయాలనీ గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలన్నారు. 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఎయిడెడ్ టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలనీ, పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డెప్యు టేషన్లను రద్దు చేయాలి అర్హత లేని, ఆరోపణలు ఉన్న డీఈవోలను తొలగించాలనీ కోరారు. దీర్ఘకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని బదిలీ చేయాలనీ అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలనీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ మేరకు ప్రతి సంవత్సరం వేసవిలో ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు నర్రా శేఖర్ రెడ్డి, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, సిహెచ్ రవీందర్ డిటిఎఫ్ నాయకులు కుర్షీద్ మియా, జగతి, అంజయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

*నల్లగొండ, ప్రభాత వార్త, ఆగస్టు 4:*

ప్రజలంతా చేయి చేయి కలిపి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. సోమవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లగొండ నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత డీ గ్రేడబుల్ చేతి సంచుల విక్రయ శాలను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పారంగి రవికుమార్, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ వైవిఆర్ ప్రసన్నకుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి యం. వెంకట్ రెడ్డి, ఇతర ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రభాత వార్త ఆగస్టు 4:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి....

*చింతపల్లి ఆగస్టు 4ప్రభాత వార్త :*



రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ నేతృత్వంలో 40బూతు అధ్యక్షుడు గజ్జి అభినవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో చేసినటువంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలబట్టే ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచలన్నారు, బూతు స్థాయిలో పార్టీని సంస్థగతంగా బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల ప్రబారి తూటుపల్లి రవి కుమార్, సీనియర్ నాయ కులు దావ శ్రీనివాస్, కుకుడపు రామకృష్ణ, మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, శివర్ల రమేష్, నాళ్ళ శివకుమార్, ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, గుడ్డేటి మధు, వనం శేషు, కుందేళ్ళ చెన్నయ్య, క్రాంతి రెడ్డి, కట్ట నరసింహ జ్ఞానేశ్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిర్మించి మూడు నెలలు అప్పుడే నీటి పాలు

## కాంట్రాక్టర్ కక్కుర్తి రైతుల పాలిట శాపం

*మోటకొండూర్ ఆగస్టు 4 ప్రభాతవార్త*

మ్తండలంలోని చాడా గ్రామపం చాయతీ పరిధిలో చాడ నుండి పిట్టలగూడెం వెళ్లే బిటీ రోడ్డు ఇటీవలే మూడు నెలల కింద నిర్మించారు .ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని మధ్యలో కల్వట్టు దగ్గర రోడ్డు అడ్డంగా తెగి కొట్టుకు పోయింది కల్వర్టు





పక్కన రైతు పొలం లో ఉన్న సొంత బావిలో నీరు చేరింది .మట్టి పూడుకు పోయింది.పొలంలో వేసిన పశువుల మేత ఎండు గడ్డి నీటిలో కొట్టుకుపోయింది వరద దాటికి అర ఎకరం వరకు పొలంలో పూర్తిగా నీటిమట్టమై మట్టితో నిండిపో యింది గతంలో మా భూమిలో రోడ్డు వేస్తున్నందుకు నష్టపరిహారం కోసం కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదని, అభివృద్ధి జరుగుతుందని అనుకున్నాము కానీ ఆగమైతామని అనుకోలేదని రైతులు వాపోతున్నారు ఇప్పటి కైనా ఉన్నతాధికారులు రోడ్డు పనులు చేపట్టి నాసిరకం రోడ్ల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని తమకు నష్టపరిహారం చెల్లించాలి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు రాకపోకలు నిలిచిపోయాయి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ కేడ్లను ఏర్పాటు చేశారు

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



*యాదగిరిగుట్ట, ఆగస్టు 4 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మల్లాపురం గ్రామంలో పాల్గొనని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు గ్రామస్థాయిలోనూ బిజెపి బలపడాల్సిన అవసరం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంధమల్ల మహేష్ గౌడ్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్ ,శక్తి కేంద్రం ఇంచార్జ్ అంకం ఉపేందర్ సీనియర్ నాయకులు కంకల సిద్ధులు వేముల మాధవరెడ్డి, కరె శ్రీకాంత్ గుజ్జుల చంద్రశేఖర్ రెడ్డి ,గౌర జహంగీర్ ,బూత్ అధ్యక్షులు కరె మహేందర్ మంగ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కాలనీలోనే పింఛన్ లు అందజేయాలి

*యాదగిరిగుట్ట ఆగస్టు 4 ప్రభాతవార్త*



య్తాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని 9వ వార్డులోని వికలాంగుల కాలనీ లో ప్రతినెల పెన్షన్ ఇచ్చేవారని ఈ నెల పెన్షన్ ఇవ్వడం కుదరదని సంబంధిత అధికారి చెప్పారని తమకు ప్రతినెల ఇచ్చే విధంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం వికలాంగులు ధర్నా నిర్వహించారు. వికలాంగులైన తమకు మున్సిపల్ కార్యాలయం కు వెళ్లి పెన్షన్ తీసుకోవడం చాలా ఇబ్బంది కలుగుతుందని ప్రతి నెల ఇచ్చే విధంగానే మా వికలాంగుల కాలనీలోనే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవార్డ్ మాజీ కౌన్సిలర్ అనిల్ కుమార్ వికలాంగులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్లో 100!! ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

*తుర్కపల్లి ఆగస్టు 4 ప్రభాత వార్త*



ఇంటర్మీడియట్లో 100!! ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని వయోజన విద్య సంచాలకులు ఉషారాణి అన్నారు,.సోమవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఒక్కొక్కరితో వారు బోధించే సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థుల విషయాల్లో చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ గురించి అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ, అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఆదర్శ పాఠశాలల్లో పదవ తరగతిలో 100!! ఫలితాలు సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఇంటర్మీడియట్లో కూడా 100!! ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు .విద్యార్థుల భోజనాన్ని రుచి చూసి సుచి శుభ్రత, మెనో పాటిస్తూ రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి. మండల విద్యాధికారి మాలతి, ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వినోద దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గడప గడపకు బీజేపీ

*మోటకొండూర్ ఆగస్టు 4 ప్రభాతవార్త*

భ్తారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి బిజెపి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పార్లమెంటు కన్వీనర్ , మండల ఎన్నికల ప్రబారి బంధారపు లింగస్వామి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు ప్రజలంతా భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్ర మాలలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో నడుస్తు న్నవేనని వివరించారు భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తండ కృష్ణ, పిసరి తిరుమలరెడ్డి, చిర్రా రవీందర్, అనంతుల పాండు రంగారెడ్డి, గాజుల ప్రవీణ్, ఆలేటి నాగరాజు, శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, జీవీలికపల్లి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి..

*యాదగిరిగుట్ట ఆగస్టు 4 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలో ఫంక్షన్ హాల్ లో సోమవారంబంగారం ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన 400 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు.

## తల్లిపాల వారోత్సవాలు



*నేరేడుచర్ల ,ఆగస్టు 4, ప్రభాతవార్త:*

నేరేడుచర్ల మండలం సోమవరం అంగకవాడీకేంద్రం 3 లో సోమవారంతల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని అరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలోఆశా వర్కర్ లుఅనూష, కళావతిఅంగన్ వాడి టీచర్లుఐశ్వర, కళావతి, సంధ్యఆయా లు సంతోషమ్మ, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

*నేరేడుచర్ల, ఆగస్టు4, ప్రభాతవార్త :*

నేరేడుచర్ల మండలం జగనాతండాలో విద్యుత్ షాక్ తో చూడి ఆవు మృతి చెందింది. సోమవారం రమావత్ నరేష్ కుచెందిన పశువుల కొట్టంలో రాత్రి వచ్చిన గాలి, వానకు విద్యుత్ సర్వీస్ వైరు తెగి కొట్టం రేకుల మీద పడడంతో సోమవారం తెల్లవారుజామున కొట్టంలో ఉన్న ఆవుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని యజమాని నరేష్ తెలిపారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తగు ఆర్థిక సాహయం అందించి ఆదుకోవాలని బాధితుడు నరేష్ కోరారు.

## ఘనంగా శానంపూడి జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల ఆగస్ట్ 4 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు హుజూర్ నగర్ నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను నేరేడుచర్లలో సోమవారం సాయంత్రం నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి ఆకుల జగతయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి స్థానిక పలు ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ లు పార్థనబోయిన విజయ్ కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు నరినాయక్, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు పల్లెపంగ వీరబాబు, కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,మండల నాయకులు నందిపాటి హిందూజ, గొడ్డేటి పవన్, చెంచల కిరణ్, రమావత్ శంకర్ నాయక్, కాటూరి శేషగిరిరావు, మాలావత్ లక్ష్మణ్ నాయక్, బెజ్జం సైదులు, చింతమల సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*తుర్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త*



ర్తోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన రుస్తాపూర్ లో సోమవారం జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ పట్టణానికి చెందిన దేవరకొండ రాకేష్( 28) భువనగిరి పట్టణ కేంద్రంలో యాక్సిస్ బ్యాంకు లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడని, తన సహ ఉద్యోగి హరీష్ తో కలిసి తుర్కపల్లి మండల కేంద్రంలో కస్టమర్తో మాట్లాడి తిరిగి భువనగిరికి పల్సర్ బైక్ మీద వెళుతుండగా రుస్తాపురం గ్రామ ప్రాంతంలో మార్గమధ్యంలో అకస్మాత్తుగా ఒక గేదె రోడ్డుకు అడ్డంగా రావడంతో బండి కంట్రోల్ తప్పి కింద పడిపోగా వెనకాల కూర్చున్న రాకేష్ కు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. బండి నడుపుతున్న హరీష్ కి హెల్మెట్ ఉండడం వల్ల స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రాజేష్ భార్య శ్రీజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు

## చెరువులు నింపాలని రైతుల నిరసన

*మాడుగులపల్లి, ఆగస్టు 04ప్రభాత వార్త*

చుక్క నీరు లేక, భూగర్భ జలాలు కూడా అడుగంటి దర్శనమిస్తున్న చెరువులో గురప్పగూడెం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కర్ర ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల వచ్చినప్పటికీ, జిల్లా వ్యాప్తంగా వర్షాలు మొహం చాటెయడం తో చెరువులు నిండక, భూగర్భ జలాలు అడుగంటాయని కొద్దో గొప్ప బోర్ల కింద వేసిన నట్లు కూడ ఎండల తీవ్రతకు, ఉడుకెత్తి మొక్కలు మాడిపోతున్నాయ ని,ఇకనైనా ఉదయ సముద్రం నీటిని ,డి 40 ద్వారా, అధిక మొత్తంలో నీటిని విడుదల చేసి, చివరి ఆయకట్టు గ్రామాలైన సర్వారం, తిప్పర్తి, ఇందుగుల, గురప్ప గూడెం, ఆగమోత్కూర్, చెరువులను



నింపి,ఆదుకోవాలని లేని పక్షం లో, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతులతో కలసి ధర్నాకు చెపడతామని మాట్లాడారు.కార్యక్రమం అయనవెంట రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## వితంతు మహిళల పట్ల ప్రభుత్వం నిరక్ష్యం వీడాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 04ప్రభాత వార్త*

వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు పెన్షన్ల తో పాటు ఇందిరమ్మ ఇళ్ల లో ప్రాధాన్యత కల్పించాలని, మండల పార్టీ కార్యదర్శిఅ బహంఆధ్వర్యంలో, మండల తాహాసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పబ్బం వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలలో వితంతు,ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి పేదలైన ప్రతి వితంతు, ఒంటరి మహిళలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని, వారికి పెన్షన్ మంజూరు చేయాలనీ కొన్ని సంవత్స రాలనుండి, వితంతు లకు పెన్షన్ అందడం లేదని, అందుకు వెంటనే దరఖాస్తులు స్వీకరించి నిజమైన అర్హులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించి వారిని



ఆదుకోవాలని సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు.కార్యక్రమం లో నాయకులు, మహిళ లు దుర్గమ్మ,స్వప్న,మంజుల, మార్తమ్మ,అబ్బాస్,నాగమ్మ రేష్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్ పై ఉద్యోగుల ఆందోళ

*భువనగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా లో 9 మంది పంచాయతి కార్యదర్శులను సస్పెండ్ చేసిన నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా సుమారు 250 మంది పంచాయతి కార్యదర్శులు కలెక్టరేట్‌కు తరలివచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. సస్పెన్షన్‌కు గురైన సహచరులపై అన్యాయంగా చర్యలు తీసుకున్నారని వారు మండిపడ్డారు.ఉద్యోగ భద్రత లేకుండా మానసిక ఒత్తిడితో పనులు చేయాల్సి వస్తోందని, ఇప్పటికే విభిన్న పనుల భారంతో మానసిక క్షోభ అనుభవిస్తున్నామని వారు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన పోటీ పరీక్షలు రాయడం కోసం సెలవుల్లోకి వెళ్లిన వారిని కూడా నిబంధనలు ఉల్లంఘించారని చూపి సస్పెండ్ చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ ఐకాస చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షులు ధరణికోట భగత్ టీజీవో అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్ ,కార్యదర్శి,చిలుకూరి శ్రీనివాస్, తదితరులుకలెక్టరేట్ వద్దకు చేరుకుని పంచాయతి కార్యదర్శుల సస్పెన్షన్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన నాయకులు, సస్పెండ్ చేసిన 9 మంది కార్యదర్శులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ తో చర్చలు జరిపి తగిన స్పందన వచ్చినట్టు, వారిని త్వరలో విధుల్లోకి తిరిగి తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు తీసుకునే ముందు సమగ్ర విచారణ జరపాలని, పంచాయతీ కార్యదర్శులపై పెరుగుతున్న పని భారం, ఒత్తిడులను తగ్గించే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శశికాంత్, రాజు, సిద్దేశ్వర్, సశిరేఖ, సురేష్, ఇంద్రసేనారెడ్డి, మునవర్, రమ దేవి, కవిత, రావులకోలురమేష్, వెంకటేశ్వర్లు ,ఎం.దయాకర్ రెడ్డి, టి సైదులు ,నాగరాజు, నూర్ మహమ్మద్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

*మిర్యాలగూడ. ఆగస్టు 4 ప్రభాతవార్త*

ప్రేమ వ్యవహారం నేపథ్యంలో ఓ యువకుడు ఇంట్లో చీరతో రేకులకు ఏర్పాటు చేసిన కొండికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేశ బోయిన సుజాత కుమారుడైన కేశ బోయిన కార్తీక్ (26) డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం ఇంట్లో ఎవరో లేని సమయంలో ఉరి వేసుకున్నట్టు తెలిపారు. స్థానికులు గమనించి విషయం చెప్పడంతో తలుపులు బలవంతంగా తెరిచి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ బి. శ్రీను నాయక్ తెలిపారు. బెదిరింపు వల్లే చనిపోయాడు అంటూ తల్లి ఆరోపణ కార్తీక్ మృతికి బాలిక కుటుంబ సభ్యులే కారణం తమ కుమారుడైన కార్తీక్ ఆత్మహత్యకు బాలిక కుటుంబ సభ్యులే కారణమని యువకుడి తల్లి సుజాత ఆరోపించింది. తమకుమారుడైన కార్తీక్ ను బాలిక మైనర్ గా ఉన్న సమయంలో (ప్రస్తుతం మేజర్) ప్రేమించుకున్నారని చెప్పింది. ఈ విషయమై బాలిక తల్లి వాడపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేయగా ... కార్తీక్ సుమారు 45 రోజులపాటు జైల్లో ఉన్నాడని చెప్పారు. అనంతరం విడుదలయ్యాక బాలిక, కార్తీక్ ఫోన్లో సంభాషించారని ఈ నేపథ్యంలో ప్రేమ వ్యవహారం నచ్చని బాలిక కుటుంబ సభ్యులు తమ కుమారుడిని బెదిరింపులకు గురి చేయటంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఇదే విషయమై మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపింది.

## 7న తెరుచుకోనున్న సాండ్ బజార్

*మిర్యాలగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు ఈనెల 7న మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి బైపాస్ వద్ద సాండ్ బజార్ ప్రారంభిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మైనింగ్ శాఖ ఎండి భవిష్ మిశ్రా చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఇసుక కేంద్రం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక టన్ను ఇసుక కేవలం రూ.1250 లకే అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటి తో పాటు వికలాంగులకు ఒంటరి మహిళలకు మరో 1500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విదంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉత్పత్తిధరకు సిమెంట్ అందించేందుకుగాను నియోజకవర్గ పరిధిలోని అదాని, ఆల్కాటెక్ సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. ఒక్కొక్క ఇందిరమ్మ ఇంటికి సుమారు 225 సిమెంట్ బస్తాలు కావాల్సి ఉంటుందని, 5 వేల ఇందిరమ్మ ఇండ్లకు సుమారు 13 లక్షల సిమెంట్ బస్తాలను సరఫరా చేసేలా ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## దాతల సహాకారం సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 4 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు దాతల సహాకారం సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. ఎం నాయుడు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ ఆదర్శ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు, పెన్నులు, పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉన్నతస్థాయికి చేరుక ోవాల ని ఆకాంక్షి ంచారు. పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ కుటాల రాంబాబు,సీనియర్ లయన్ మెంబర్ డైమండ్ శ్రీను,శంకర్ రెడ్డి,వెంకటరమణ, సోమయ్య. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కి తరలిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

*మిర్యాలగూడ. ఆగస్టు 4 ప్రభాతవార్త*

టీపీసీసీ పిలుపు మేరకు చేపట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి స్థానిక ఎన్నికలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు కు కట్టుబడి ఉందన్నారు. బీజేపీ ధ్వంద వైయికరికి నిరసనగా ఈ నెల 6న ఢిల్లీ జంతర మంతర్ వద్ద ధర్నా తపపెట్టినట్లు పేర్కొన్నారు. ధర్నాకు తరలిన వారిలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ లక్ష్ మణ్ గౌడ్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, రాష్ట్ర ఓబీసీ సెల్ కో ఆర్డీ నేటర్ మెరుగు శ్రీను తదితరులు ఉన్నారు.



## పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలి



*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో ని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన,పోషక విలువలతో కూడిన రుచికరమైన, బలవర్ధకమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయి పాలెం, ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే ప్రదేశాలతో పాటు వంటగది, వంట సరుకులను పరిశుభ్రంగా ఉంచుకొని వేడి పదార్థాలను మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వాటిపట్ల అప్రమత్తంగా ఉంటూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వ్యవహరించాలన్నారు. ఆయన వెంట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యానాం ాయణ,సైదయ్య, నరసింహస్వామి, లక్షీ ్మ, మాలోత్ దశరథనాయక్, శ్రీనివాస్,విజయలక్షి ్మ, ఝాన్సీ, లలిత, నరేందర్, బాలునాయ క్, రాము తది తరులు న్నారు.

# ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి

**పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శికొత్తపల్లి రేణుక**

**నేరేడుచర్ల ,ఆగస్టు 4 ,ప్రభాతవార్త:**



కర్ణాటక రాష్ట్రంలో ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఆమె సోమవారం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి ధర్మస్థలి లో అమ్మాయిలను మహిళలను సుమారు 300 పైన అత్యాచారం చేసిన నేటి వరకు ఎవరికీ తెలియకుండా తమ తప్పులను ప్రభుత్వ పెద్దల అండతో బయటికి రాకుండా కప్పి పుచ్చిగ చివరికి ఒక పారిశుద్ధ్య కార్మికుడు ధైర్యం చేసి ఫిర్యాదు చేశక దాని గురించి సభ్య సమాజానికి తెలిసిందని తెలిపారు. ఈ సంఘటన యావత్ భారతదేశాన్ని కలవరపరిచిందని మహిళలు ధర్మస్థలానికి వెళ్లాలంటేనే భయభ్రాంతులకు లోనవుతున్నారని పవిత్ర స్థలమని చెప్పుకొని ధర్మస్థలిలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటని అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ వేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మిపావని, డివిజన్ నాయకులు రేష్మ, శ్యామల, మరియమ్మ, సత్యమ్మ, నాగేంద్ర, మల్లేశ్వరి, మాలాంబి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏ ఇ గా రవి వర్మ

**నేరేడుచర్ల ,ఆగస్టు 4 ,ప్రభాతవార్త:**



నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏ ఇ గా ఏ రవి వర్మ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన పందిరి శ్రీనివాస్ పాలకీడు మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో రవి వర్మ బదిలీపై రాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు. రవివర్మను బదిలీ అయిన ఏ ఇ పందిరి శ్రీనివాస్ తో పాటు ట్రాన్స్ కో సిబ్బంది శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

## ఉపాధి నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలి

**డిప్యూటి సీఈవో, అడిషనల్ డీఆర్‌డివో శిరీష**

**మేళ్లచెరువు ఆగష్ట్ 4 ప్రభాతవార్త:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ ముగింపు సందర్భంగా ఓపెన్ ఫోరం ప్రజావేదిక సభ జరిగింది. ఈసభలో పాల్గొన్న డీప్యూటి సీఈవో, అడిషనల్ డీఆర్‌డివో శిరీష మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులతో గ్రామాలు, వ్యవసాయం, కూలీల కుటుంబాలుఅభివృద్ధి చెందాలని కోరారు. 14 గ్రామపంచాయితీల పరిధిలో 2024-25 కాలంలో జరిగిన రూ.4కోట్ల40 లక్షల పనులను వివరించారు. సామాజిక తనిఖీ బృందంవారు గ్రామ గ్రామాన తనిఖీలు నిర్వహించి అనేక తప్పిదములను గుర్తించారని, అట్టి తప్పిదాలపై రికవరీని, పెనాల్టీలను చెల్లించాలని ఆదేశించారు. మేళ్లచెరువు గ్రామ పంచాయితీ పరిధిలో రికవరీ రూ.7,706లు, పెనాల్టీరూ.4 వేలు, వెంకటరామాపురం రికవరీ రూ. 2,098లు, ఎర్రగట్టుతండా రికవరీ రూ.1,869, వేపలమాదారం రికవరీ రూ.2,549, పెనాల్టీ రూ.3 వే లు, హేమ్లతండా రికవరీ రూ.2,294, పెనాల్టీ రూ.1000లు, కప్పలకుంటతండా రికవరీ రూ.1,162లు, పెనాల్టీ రూ.1000లు, కందిబండ రికవరీ రూ. 13,707లు, పెనాల్టీ రూ.1000లు, నల్లబండగూడెం రికవరీ రూ.34,775లు, మంగలికుంటతండా రికవరీ రూ.236లు, పెనాల్టీ రూ.2 వేలు, రేవూరు రికవరీ రూ.2,510లు, పెనాల్టీ రూ.1000లు, రామాపురం రికవరీ రూ.40,406లు, పెనాల్టీ రూ.1000లు, యతిరాజపురంతండా రికవరీ రూ.4,425, పెనాల్టీ రూ.1000లు, రామాంజనేయతండా రికవరీ రూ.2,088లు, పెనాల్టీ రూ.1000లు మొత్తం మీద రూ.1 లక్ష 15వేల 945లు, రికవరీ రూ.1 లక్ష 15వేల 945లు, పెనాల్టీ రూ.16 వేలు, మొత్తం కలిపి రూ.1 లక్ష 31 వేయి 945లను ఉపాదిహామీ శాఖకు చెల్లించాలని ఆదేశించారు. ఈ సభలో విజిలెన్స్ మేనేజర్ ఆశ, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్, అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కన్నెకంటి శైలజ, ఎస్ఆర్‌పి కోలపాక సురేంద్రబాబు, అంబుడ్స్‌మెన్ లచ్చీరాం, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, గ్రామపంచాయితీల కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డి, టెక్నికల్‌అసిస్టెంట్లు, డీఆర్‌పీలు రాంబాబు, కృష్ణవేణి, అశ్విని, వీరలక్ష్మి, తిరుపతయ్య, నీరజ, అఖిల్, తేజశ్రీ, శ్రీలత ,వంశీ, శిరీష, నవీన్, బోయి నాయక్, వీరయ్య, అరుణ, సైదావతి, వెంకటరెడ్డితోపాటు గ్రామ పంచాయితీల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, అన్ని గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా గంధంతో అభిషేకములు

**మేళ్లచెరువు ,ఆగస్టు 4 ,ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం శ్రావణ మాసోత్సవాల ఆశాదశమి కార్యక్రమాలలో భాగంగా చేతి సానతో తీసిన పవిత్ర గంధంతో అభిషేక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బిళ్వ అర్చనలు, కర్పూర హారతి, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభును దర్శించుకున్న డిప్యూటీ సీఈవో శిరీష

**మేళ్లచెరువు ఆగష్ట్ 4 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును సోమవారం జిల్లా డిప్యూటి సీఈవో, అడిషనల్ డీఆర్‌డివో శిరీష దర్శించుకున్నారు. గోత్రనామాలతో, పంచామృత అభిషేకములను జరిపించుకున్నారు. తీర్థప్రసాదములు స్వీక రించారు. ఆలయ మర్యాదలతో శిరీషను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, వేద పండితులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## పత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విశ్వేశ్వర స్వామి

**నేరేడుచర్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణమాసం సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు విశ్వేశ్వర స్వామి దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆలయంలోని విశ్వేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో విశేషంగా అలంకరించి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.




## రాష్ట్రస్థాయి డ్యూటీమీట్‌లో రజతపతకం సాధించిన కళ్యాణచక్రవర్తి

**అభినందించిన హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు**



హుజూర్‌నగర్ క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్త: వరంగల్ లో జరిగిన రెండవ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీమీట్ లో హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గడ్డం కళ్యాణచక్రవర్తి కి నేరపరిశోదనలో ని పోర్ట్రెయిట్-పార్లే విభాగంలో రజిత పథకం లభించింది. సోమవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.చరమందరాజు డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కళ్యాణ చక్రవర్తి ని అభినందించారు. జూలై 30 నుంచి ఆగష్టు02 వరకు పలుఅంశాలల్లో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్ లో హుజూర్‌నగర్ కు రజతపతకం దక్కింది. గతంలో కూడా కళ్యాణచక్రవర్తి కి జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీమీట్ లో నేరపరిశోదనలో ని పోర్ట్రెయిట్ - పార్లే, నేరపరిశోదన అనే అంశాలలో రెండుసార్లు ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. ఈ సంధర్బంగా కళ్యాణచక్రవర్తి ని కార్యాలయ సహచర సిబ్బంది అభినందించారు.

## కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి ఉత్తమ్

**గరిడేపల్లి, ఆగస్టు4, ప్రభాతవార్త :**

అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదుకున్నారని మాజీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్ , గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి లు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామపంచాయతీ పరిధిలో గల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈద నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్య కారణాలతో హాస్పటల్లో చేరినట్లు తెలిపారు. కార్యకర్త నాగేశ్వరరావు పేద కుటుంబానికి చెందినవాడు కావడంతో ఖర్చుతో కూడిన చికిత్సను చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని, ఆయన పరిస్థితిని పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 8 లక్షల రూపాయలను ఎల్ఓసిగా ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పరిస్థితిని మంత్రి దృష్టి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి మంత్రి సహాయం అందించేందుకు కృషిచేసిన మాజీ ఎం పి పి రంగనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి కి మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, నాగేంద్రబాబు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల శ్రీను, గోపయ్య, దస్తగిరి, సాయినవీను, వెంకటరెడ్డి, సాయికిరణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి

**నేరేడుచర్ల ,ఆగస్టు 4, ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 64వ రోజు సోమవారం 10వ వార్డులోని చింతలబజార్ లో తడి ,పొడిచెత్త తో ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. చింతలబజార్ లో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ జి.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, సమభావన సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేని ప్రయాణం కోసం క్యూఆర్ కోడ్ బోర్డు ఏర్పాటు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 4 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం కు వచ్చే భక్తులకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం వారు క్యూఆర్ కోడ్ బోర్డు ఏర్పాటు చేశారు. 15 ప్రదేశాలకు వెళ్లేందుకు మ్యాప్ ఓపెన్ అయ్యే విధంగా పిఆర్ కోడ్స్ స్కానర్ తో కూడిన బోర్డును ఆలయ ప్రాంగణంలో కొండపైన వైకుంఠ ద్వారం గోపురం హనుమాన్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసినట్లు ఈవో వెంకటరావు చెప్పారు. ఇట్టి బోర్డులను త్వరలోనే 15 స్థానాలలో ఏర్పాటు చేయనున్నట్లు ఈఓ తెలిపారు. చిట్టి క్యూఆర్ కోడ్ బోర్డుల ఏర్పాటు వల్ల భక్తులు ఆలయ సమాచారం తెలుసుకొని సంబంధిత ప్రదేశంకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా చేరుకొని విధంగా కలిగినదని సంతృప్తి వ్యక్తం చేశారు..... 30 గ్రాములకు




తగ్గకుండా డొప్పల లో ఉచిత ప్రసాదం: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే సర్వ భక్తులకు పంపిణీ చేసే ఉచిత ప్రసాదం 30 గ్రాములకు తగ్గకుండా దొప్పలలో మాత్రమే అందివ్వాలని ఈవో వెంకట్రావు ఆదేశించారు. శనివారం లడ్డు చూర్ణం మిగతా రోజులలో పులిహోర ప్రసాదం ఉంటుందన్నారు. ఆలయ భద్రతకు సంబంధించి ఆలయ లోపలి భాగంలో ఆలయ పరిసరాలలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఆలయంపై డ్రోన్ ఎగురకుండా నిషేధించేందుకు భద్రతా సిబ్బందికి అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులకు పశ్చిమ రాజగోపురం నుండి ప్రసాద వితరణ మార్గంలోనే మాత్రమే బయటకి అనుమతించుచున్నట్లు అదేవిధంగా శ్రీ స్వామివారి దర్శనం పై వచ్చే భక్తులు ధర్మ దర్శనం ద్వారా లేదా ప్రత్యేక దర్శనం టికెట్ పొంది దర్శనానికి వెళ్లాలని అందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఆధునిక పరికరములను ఉపయోగించుటకు భద్రతా సిబ్బందిని ఆదేశించినట్లు చెప్పారు.




# భారీ వేప చెట్టు కూలడంతో గుడిసె ధ్వంసం

**.ఆలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త**



ఆలేరు పట్టణ కేంద్రంలోని పదో వార్డు ఎస్సీ కాలనీలో గత రాత్రి కురిసిన వర్షానికి మాతమ్మ గుడిసె దగ్గర గల సుక్క శ్రీకాంత్ శ్రీలేఖ దంపతుల గుడిసె పై భారీ వర్షం కు వేప చెట్టు కూలడంతో గుడిసె ధ్వంసమైంది. పక్కనే ఉన్న కరెంటు వైర్ తెగడంతో వారు భయభ్రాంతులై పిల్లలతో సహా రాత్రి వర్షంలో బయటకు పరుగులు తీసి పక్కింట్లో తలదాచుకున్నారు. గతం లో సెప్టెంబర్ 6న 2021 సంవత్సరంలో చుక్క శ్రీకాంత్ ఇల్లు అకాల వర్షంతో కూలిపోయింది. ఇప్పటి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య సర్వే చేసి మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వారికి కెసిఆర్ తలపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పినారు .డబల్ బెడ్ రూమ్ లిస్టులో సుక్క శ్రీకాంత్ పేరు రాలేదు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం అతని ఇంటి ముందు చిన్న గుడిసె వేసుకొని భార్యా పిల్లలతో నివాసం ఉంటున్నాడు రాత్రి కురిసిన వర్షానికి ఉన్న గుడిసెపై భారీ వేప చెట్టు కూలడంతో గుడిసె ధ్వంసం కావడం తో ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంజూరు చేయాలని స్థానిక కాలనీవాసులు బలంగా కోరుతున్నారు.

# యాదగిరిగుట్టలో సాంప్రదాయంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

**యాదగిరిగుట్ట, జూలై 18 ప్రభాతవా ర్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో సోమవారం పవిత్రోత్సవాలు సాంప్రదాయబద్ధంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శ్రీ స్వామివారి ప్రధాన ఆలయంలో స్వస్తివాచనంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్వస్తివాచనం విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యహవాచనం, రక్షాబంధనం, మృత్సాం గ్రహణం, అఖండ దీపారాధన, అంకురారోపణం, అంకురార్పణ హోమం, పవిత్రాది వాసం మొదలైన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు పాల్గొన్నారు. పవిత్రోత్సవం విశిష్టత : శ్రీ పాంచరాత్రాగమనం శాస్త్రానుసారంగా వైష్ణ దేవాలయంలో నిర్వహింపబడే ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఉత్సవమే ఈ పవిత్రోత్సవం. దేవాలయంలో నిత్యం నిర్వహితారాధన ఉత్సవాదుల యందు మంత్రలోప తంత్ర లోపాలు తెలిసి తెలియక జరిగే అవకాశం ఉన్నందున ఆ దోషములను తొలగించుటకై ఈ పవిత్ర సములను నిర్వహిస్తారు. పవిత్రోత్సవ నిర్వహణలో దేవాలయంలోని ఆరాధనలు పరిపూర్ణగునని, భగవతాను గ్రహ ప్రాప్తికి మార్గంలగునని అర్చకులు తెలిపారు. పాత గుట్టలో..... అనుబంధ దేవాలయమైన శ్రీ పాత లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో సోమవారం నుండి పవిత్రోత్సవాలు మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# సైదాపురంలో అయిలయ్య మార్నింగ్ వాక్



**యాదగిరిగుట్ట ఆగస్టు 4 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో సోమవారం ఖీమార్నింగ్ వాక్ఖీ నిర్వహించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గల్లీ గల్లీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే విన్నపాలు స్వీకరించారు. నిర్మాణంలో ప్రధాన ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ప్రజలతో మాట్లాడారు.అర్హులైన వారికి వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని లబ్ధిదారులకు బీర్ల ఐలయ్య సూచించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక సహస్రనామార్చ

**రాజపేట ఆగస్టు 4 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు లలిత సహస్రనామార్చన, హనుమాన్ చాలీసా, అమ్మవారికి అష్టోత్తర నామార్చనలు, నిర్వహించి సకల దేవతలకు మంగళహారతి సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయాలి

**రాజాపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త**



రైతన్నలకు మాదిరిగా నేతన్నలందరికీ (మరమగ్గాలు, చేనేత మగ్గాలు) ఉచిత విద్యుత్ అందజేయాలని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు కటకం పెద్ద వెంకటేశం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల నేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకానికి ఆమోదం తెలుపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన స్పందించి ఆదివారం విలేఖరులతో మాట్లాడారు. కూడు, గుడ్డ, నీడ అంశాలలో రైతన్న ఆహారం అందించి ప్రాణాలు నిలబెడితే నేతన్న తయారు చేసే గుడ్డతో మనిషికి మానం నిలుస్తుందని అంతటి ప్రాధాన్యత గల నేతన్నలందరికీ రైతుల మాదిరిగా ఉచిత విద్యుత్ అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణాలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ నేత కార్మికులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మారమగ్గాల నేతన్నలకు విద్యుత్ బిల్లుల భారం వారి తక్కువ ఆదాయంపై మరింత ప్రభావం చూపుతుందని రైతుల సేద్యానికి ఉచిత విద్యుత్ అందజేసిన విధంగా నేత కార్మికుల చేనేత మగ్గాలు, మర మగ్గాలకు కూడా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా చేనేతలకు ప్రసిద్ధి అయిన పోచంపల్లి, గద్వాల, మరమగ్గాలకు ప్రసిద్ధి అయిన సిరిసిల్ల, భువనగిరి, నల్లగొండ,మరో భీవండిగా పేరున్న రఘునాథపురంలలో ఎంతో మంది నేతన్నలు వృత్తిపై ఆధార పడి జీవనోపాది పొందుతున్నారన్నారు. సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన చేనేత రంగానికి ఆగస్టు 7లోగా ఉచిత విద్యుత్ హామీని అమలు చేసి నేతన్నల కుటుంబాలు మరింత బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రేణిగుంటలో బ్లూ టంగ్ నివారణ టీకాలు

**రాజాపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో సోమవారం గొర్రెలకు నీలి నాలుక జబ్బు రాకుండా నివారణ టీకాలు 593 గొర్రెలకు అందజేశారు. ఇందులో భాగంగా గొర్రెలు మేకలు పెంచే పెంపకదారులు వర్షాకాలంలో మేకలను గొర్రెలను బురదలో గానీ, నీటిలో గాని నడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, షెడ్డులో వర్షపు నీళ్లు, పేడ, మూత్రం నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారానికి ఒక సారి పాకల లో పొడి సున్నం చల్లడం వలన సూక్ష్మ జీవులు నశిస్తాయి. ప్రతి రోజు పొడి ప్రదేశంలో నడిచే విధంగా తగిన చర్యలు తీసుకుంటే (ఫుట్ రాట్ )కాలి పుండు అనే జబ్బు నుండి గొర్రెలు మేకలను రక్షి ంచుకోవచ్చునన్నారు. గొర్రెల మేకల పాకలో సాయంత్రం పూట ఆరున్నర నుండి ఏడు గంటల మధ్యకాలంలో వేపాకుతో గాని ఆయిల్ ఆకులతో పాకంలో పొగ పెట్టడం వలన క్యాలుకాయిడిస్ దోమ కుట్ట కుండా జీవాలను రక్షి ంచుకోవచ్చునన్నారు. దోమ కుట్టడం వలన గొర్రెలలో మేకలలో నీలి నాలుక లేదా మూతి వాపు జబ్బు వచ్చే అవకాశం ఉంటుందని మండలంలో ఉన్న గొర్రెల మేకల పెంపకదారులు తమ జీవాలకు నీలి నాలుక జబ్బు రాకుండా టీకాలు వేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల పశు వైద్య అధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి పశు వైద్య సిబ్బంది టీ. శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కుటుంబానికి సాయం

**రాజాపేట ఆగస్టు 4 ప్రభాతవార్త**



బేగంపేటగ్రామపంచాయతీ సిబ్బంది దేవి నర్సిం హులు మరణించగా సోమ వారం కుటుంబసభ్యులకు రాజపేట మండల సిబ్బంది అందరు కలిసి 5000 రూపాయలు ఆర్థికసహాయాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో మొర్రి యాకయ్య, ఎడ్ల రాము, కోయ కనకయ్య, మాచర్లరాజయ్య, ఐలేను భిక్షపతి, బేగంపేట సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు శ్రావణమాస ప్రత్యేక పూజలు

**రాజపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త**

శ్రావణ శుద్ధ ఏకాదశి 5వ, మంగళవారం రోజున శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం వారిచే సకల దేవతా నిలయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల



నవాకారంతో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ శ్రావణమాస ప్రత్యేక పూజలు సామూహిక కుంకుమార్చనలు లలితా సహస్రనామ పారాయణములు, శాకంబరి అలంకరణ, వడి బియ్యం సమర్పణ మంగళ నిరాజనం సేవ, విశేష నైవేద్య నివేదన మహదాశీర్వచనము నిర్వహిస్తారని వివరించారు. క ధార్మిక ఆధ్యాత్మిక భక్త మహాశయులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి జగన్మాత కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

*తుంగతుర్తి . ఆగస్టు 4. ప్రభాతవాస్తిజనల్*

వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ బైన రమ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పాఠశాల యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత,



పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఆశాలు చిత్తలూరి రమ, నీలమ్మ ,మేరమ్మ ,పద్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

.



*సూర్యాపేట ఆగస్టు 04, ప్రభాతవార్త*

:పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా , సోమవారం జిల్లా ఎస్పి నరసింహ జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు. ఎస్పి , డీఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ, రాజశేఖర్, సూరల్ స్టేషన్ యస్ ఐ బాలు నాయక్, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపినారు. సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షి ంచారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలి అన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.ఎస్పి వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్, యస్ ఐ బాలు నాయక్, డిసిఆర్బి యస్ ఐ యాకూబ్, సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పి సీసీ సందీప్ ఉన్నారు.

## చేయూతగా స్నేహితులు

*తిరుమలగిరి. ఆగస్టు. 4 ప్రభాత వార్తిరుమలగిరి*

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మొల్గురి రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై బ్రెయిన్ సర్జరీ తో నెల రోజులపాటు నిమ్స్ ఆసుపత్రిలో చావు బ్రతుకులతో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతున్నా. విషయం తెలుసుకున్న తోటి పదవ తరగతి 200708 బ్యాచ్ స్నేహితులంతా కలిసి స్నేహం కంటే ఈ లోకంలో గొప్పదేదిలేదనీ తమ వంతు బాధ్యతగా అండగా ఉంటామని రమేష్ కు భరోసానిచ్చారు. ఈ మధ్యకాలంలోనే డిశ్చార్జ్ అయి హైదరాబాదులోని అద్దె గృహంలో నివాసముంటున్న మొల్గురి రమేష్ ను కలిసి పరామర్శించారు. పరిస్థితి విషమంగా ఉందనీ తెలుసుకొని సోమవారం అప్పటికప్పుడు తోటి స్నేహితులంతా తోచిన ఆర్థిక సహాయం చేయాలనుకోని దాదాపు 35 మంది రూ.15500 లను జమ చేసి ఆపదలో ఉన్న మిత్రుని ఆదుకోవాలని సహృదయంతో స్నేహానికి అండగా మానవత్వాన్ని చాటుతూ ఆర్థిక సహాయం కింద డబ్బులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. ఆరోగ్యం కుదుటపడేంతవరకు చికిత్సకు సహకరిస్తామని ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు యాకస్వామి, పెరుమాండ్ల ప్రశాంత్, ఇట్టబోయిన కుమారస్వామి, ఎర్ర భాష, మహేష్ , ముత్తయ్య, పాక యాకన్న, ఐల ఉపేందర్, రాజ్ కుమార్, మధు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం

*తుంగతుర్తి . ఆగస్టు 4. ప్రభాతవార్త*



గ్రామంలో అభివృద్ధి చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని సామాజిక కార్యకర్త చింతకుంట్ల చింతయ్య అన్నారు. సోమవారం తమ స్వగ్రామమైన రావులపల్లి నుంచి సూర్యాపేట కలెక్టర్ కు తమ గ్రామంలో కుంటుపడిన అభివృద్ధి గురించి తెలియజేసి వినతి పత్రం ఇవ్వడానికి పాదయాత్రగా బయలుదేరీ మాట్లాడుతూ మా నియోజకవర్గం తుంగతుర్తి ఎస్సీ నియోజకవర్గమైనాలుగు పర్యాయాలు పరిపాలించిన దళిత ఎమ్మెల్యేలు మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో అభివృద్ధి మరిచారని అన్నారు. గత నాలుగు పర్యాయాలుగా ఈ తుంగతుర్తి నియోజకవర్గాన్ని పరిపాలించిన దళిత ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం మా గ్రామం వేలువేయబడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ప్రభుత్వం నుండి నేటి వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మూడు ఎకరాల భూమి, దళిత బంధు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్ళ, ఇప్పటివరకు గ్రామంలో రాలేదని అన్నారు. నియోజకవర్గ ఏర్పడిన నాటినుండి గ్రామంలో సొంత అంగన్వాడి భవనం లేక అద్దె భవనంలోనే కొనసాగుతుందని అన్నారు. గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సరైన వసతి లేక పక్క గ్రామీణ వెంపటి లో కొనసాగుతుందని అన్నారు. మా గ్రామంలో ఇప్పటివరకు కుల సంఘాల భవనాలు లేవు గ్రామానికి రావడానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు,ఒక పశు వైద్యశాల లేదు, పూర్తిస్థాయిలో మురుగు కాలువలు లేక అవస్థలు పడుతున్నారని ఇవన్నీ స్థానిక నాయకులకు, పరిపాలిస్తున్న నాయకులకు కనబడటం లేదా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో సైతం నిజమైన అర్హులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో పరిపాలకులు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా గ్రామానికి మంజూరైన 30 పడకల ఆస్పత్రిని నిర్మించాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తాం

*సూర్యాపేట ఆగస్టు04, ప్రభాతవార్త:*

డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 3వ విడతలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో త్రాగునీటి వసతి విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించడానికి ఇక్కడికి వచ్చానని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలలో ఇది ఒకటి అని మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావొద్దు అనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సదుపాయాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ లను అందుబాటులోకి తేవాలని ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ తీసుకోవడంతోపాటు మంచినీటి సదుపాయం, నివాసానికి




అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా దాసు, మిద్దె శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి I రోజు జైలు శిక్ష.

*సూర్యాపేట ఆగస్టు 04, ప్రభాతవార్త :చీ*

మద్యం సేవించి వాహనాలు నడపరాదని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ,ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ తొమ్మిది మంది (09) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని సోమవారం నాడు కోర్టులో హాజరు పరచగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణ,ఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్ష,రూ.2,000/ జరిమానా, మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఎనిమిది మందికి (08) కలిపి రూ.6,500/ జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..



*నూతనకల్.. ఆగస్టు 04 ప్రభాతవార్త.*

.ఈనెల 11న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సునీత, డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్ కోరారు.సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సందీప్ మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పక వేయించవలెనని సూచించారు.ఈనెల 11వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలెనని వారు కోరారుసిహెచ్ఓ చరణ్ నాయక్,ఏవో మురళి బాబు,ఏఈ అనిల్ కుమార్,ఎంపీఓ శశికళ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

*తుంగతుర్తి . ఆగస్టు 4. ప్రభాతవాప్రతి ఒక్కరు*

మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచి పర్యావరణాన్ని కాపాడాలని తహసిల్దార్ దయానందం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని మినీ స్టేడియంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మొక్కలను కాపాడితే పెద్ద వృక్షాలుగా ఎదిగి పర్యావరణాన్ని కాపాడతాయని అన్నారు .రోజురోజుకు వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి తప్పనిసరిగా వృక్షాలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్ ,సిడిపిఓ శ్రీజ ,ఏపీఓ కృష్ణ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతం కాదే ఇది అనర్థం..

## అధికారులకు గిట్టని వయోవృద్ధుల వెతలు
## ఆరంభంనుండి ఆమడ దూరంలోనే పరిష్కారం
## గూడు చెదిరిపోయే ...గోడు
## వినని రెవెన్యూ,పోలీస్ అధికారులు





*మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:*

30సంవత్సరాల క్రితం సంపాదించిన వ్యవసాయ భూమి,కట్టుకున్న గూడును కన్నకొడుకే ముప్పు తిప్పలు పెడుతున్న విషయంపై కొన్ని నెలలుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యం నీడలో పోలీస్ అధికారులు,రెవెన్యూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యం నీడలో అధికారులు పరిష్కారం చేయకుండా వయోవృద్ధుల వెతలను కనుచూపుమేరలోనే వదిలేసిన సంఘటన మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో ఇటీవల ప్రభాతవార్తకు తత్సాడింది.వయోవృద్ధులైన బాధితులు మలిగిరెడ్డి మాధవరెడ్డి దంపతులు " ప్రభాతవార్తతో కన్నీరు మున్నీరుగా తమగోడు విన్నవించారు.తాను 30సంవత్సరాల క్రితమే 14 ఎకరాల వ్యవసాయ భూమిని సంపాదించుకున్నానని,అందులో 3ఎకరాలు తన కుమార్తెకు పసుపుకుంకుమల భరణికింద ఇచ్చానని ,మరో 2 ఎకరాలు కుమారులు చేసిన అప్పుకింద అమ్ముకున్నట్లు తెలిపారు.ఇప్పుడు మరో 9ఎకరాల భూమిలో అర ఎకరం, తల్లికి,మరో అర ఎకరం తనపేరుమీద చేసి మిగతా 8 ఎకరాల భూమి తన ఇద్దరు కుమారులైన శ్రీనివాస్‌రెడ్డి,గోవర్థన్‌రడెడ్డికి సమాన భాగాలుగా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నప్పటికీ సర్వే నెంబర్ 59,17నుండి 24వరకు ఉన్న 9 ఎకరాల భూమిలో పంపనీలు జరగకుండా తన పెద్ద కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి నాలా కన్వెన్షన్ 2400267086 ఆన్‌లైన్ నెంబర్‌పై చేసి పైగా తాను స్వతహాగా నిర్మించుకున్న ఇంటిని కూడా కూల్చివేసేందకు సంసిద్ధమయ్యాడని వృద్ధ దంపతులు వాపోయారు.నెల రోజుల క్రితం వ్యవసాయ భూమిలో కౌలుదారు సిరికొండ రమేష్ వేసుకున్న పంటను కూడా నాశనం చేసేందుకు తమ పెద్ద కుమారుడు దుస్సాహసానికి పూనుకున్నాడని,ఇట్టి విషయంపై మర్రిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటనను తెలియజేశారు.పెద్ద కుమారుడు ఎన్ని అవకతవకలకు గురిచేసినప్పటికీ తెలిసీ తెలయక ఏదో మైకంలో ఇబ్బంది పెడుతున్నారని విషయం తల్లిదండ్రులు తమ పెద్ద కుమారుడైన శ్రీనివాస్‌రెడ్డిని క్షమించడంతప్ప ,ఓర్చుకోవడంలో భూమాతకు ఉన్నంత ఓర్పుతో తల్లిదండ్రుల కన్నకొడుకు వెతలను కడుపులో దాచుకోవడం గమనార్హం.తమ పేరుమీద గత కొన్నేళ్లుగా గ్రామపంచాయతీలో ఇంటిపన్ను కూడా చెల్లించకుండా వివాదాస్పదంలో ఉందని వట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీ కూడా ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు వివరణ ఇవ్వడం మరింత విడ్డూరంగా ఉంది. అధికారులారా...మానవత్వం మంటగలవకముందే సభ్య సమాజం తలదించుకోకకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ,పోలీస్ అధికారులను వయోవృద్ధులు కోరుకుంటున్నారు.తమకు న్యాయం చేయాలని తక్షణ చర్యలు చేపట్టేందుకు చండూర్ ఆర్డీవో శ్రీదేవికి దంపతులిద్దరూ ఫిర్యాదు చేశారు.ఒక వైపు వ్యవసాయ భూమిపై అవకతవకలకు పాల్పడుతూ తమపెద్ద కుమారుడు,చిన్న కుమారుడు హైద్రాబాద్‌లో కుటుంబ సభ్యుల సమేతంగా హాయిగా జీవించడం కొసమెరుపు.కన్న తల్లిదండ్రులను మాత్రం ఆటవిడుపు కాదు...కాదు....ఆగమాగం చేస్తూ రచ్చరచ్చ చేయడం,కాటికి కాలుచాపే వయసులో ఇబ్బంది పెట్టడం సరికాదేమో...అంటూ మర్రిగూడ మండల ప్రజలు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు.

## ఉద్యోగం వస్తే..డీలర్ రాజీనామా చేయాల్సిందే...

*చింతపల్లి, 4ఆగష్టు, ప్రభాతవార్త:*

రేషన్ డీలర్ల కుటుంబాల్లో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే,వాళ్ల రేషన్ దకాణంను వదిలిపెట్టాలని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారంనాడు మాట్లాడుతూ రేషన్ డీలర్ల కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన దాఖలాలు ఉన్నాయని,అలాంటి ఉధంతాల్లో డీలర్లు స్వఛ్చంధంగా రాజీనామా చేయడం మంచిదని సూచించారు.చౌక దుకాణాలు కేవలం ఉపాధిమార్గం అని రఘునందన్ వివరించారు.రేషన్ డీలర్ల కుటుంబాల్లో ఏ వ్యక్తి ఐనా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైనా,ఇప్పటికే ఉద్యోగం వస్తే డీలర్‌షిప్‌కు స్వచ్ఛంధ రాజీనామా చేయడం మంచిదని శ్రేష్టమని ఆయన అన్నారు.రాజీనామా చేయకపోతే సమగ్ర విచారణ జరిపి, "ఉద్యోగికి కుటుంబానికి రేషన్ దుకాణం కూడా ఉంది.గమనించాగలరు" అంటూ లేఖరాసి నిజం చెప్పాల్సిన ఆగత్యం ఏర్పడుతుందని మాచన రఘునందన్ హెచ్చరించారు

## చివ్వ ఫాస్ట్‌ఫుడ్,టిఫిన్ సెంటర్ ప్రారంభం



*కొండమల్లేపల్లి,4ఆగష్టు,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనూతనంగా ఏర్పాటు చేసిన చివ్వ ఫాస్ట్‌ఫుడ్,టిఫిన్ సెంటర్‌ను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చివ్వ ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్ యజమానికి శుభాకాంక్షలు తెలిపి,మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని అన్నారు.అనంతరం రవీంద్రకుమార్‌ను యాజమాన్యం సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు రమావత్ తులసిరామ్,రావుల వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్,పెద్దిశెట్టి సత్యం,ఎటెల్లి రాంబాబు,పంగ లాలయ్య,విజయ్, వెంకటయ్య,అమర్‌సింగ్,రాము,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన లెంకలపల్లి క్రీడా ప్రాంగణం .సంప్రోక్షణమా....సంవిధానమా...




*మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:*

గత ప్రభుత్వ విధానాలు,నియమ నిబంధనను తుంగలో తొక్కి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారనడానికి నిదర్శనం లెంకలపల్లి క్రీడా ప్రాంగణం ఆక్రమణకు గురికావడం చెప్పకనే చెప్పవచ్చు.మర్రిగూడ మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 158,160లో గత తెలంగాణ ప్రభుత్వం ఎ.4.20 భూమని క్రీడా ప్రాంగణానికి అధికారులు కేటాయించారు.కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యంవల్ల అదేప్రాంగణంలో గత రెండు సంవత్సరాలుగా పత్తిచేను వేసుకుని ఆక్రమణకు గురిచేసి,ఆ భూమి తనదేనంటూ ఇప్పుడున్న అధికారులనుకూడా తప్పుదోవ పట్టిస్తున్నారనేది వాదన.ఇటీవల లెంకలపల్లిగ్రామంలో రాజకీయ సంబంధమైన విషయాలనుతమదైనశైలిలో గ్రూపులుగా వాదనలు వినిపించడం సమాచారం.ఈ నేపథ్యంలో ఈ సంవత్సరంకూడా క్రీడా ప్రాంగణంలో పత్తిచేను వేసుకుని కొంతమంది రైతులు ఆ భూమి తనదేనంటూ ఆక్రమించుకున్నారని,ససేమిరా ఒప్పుకోవడంలేదని సంబంధిత కార్యదర్శి ఉమా గత నెలలో మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై సంబంధిత అధికారులుగానీ,గ్రామస్తులుగానీ చర్యలు తీసుకోకపోవడం మరింత అనుమానాస్పదంగా మారింది.సంవిధానమా...లేక సంప్రోక్షణమా అన్న మీమాంసలో దిక్కుతోచని స్థితిలో ఒకవైపు అధికారులు,మరోవైపు రాజకీయ నాయకులు,ఇంకొకవైపు పోలీసుల రక్షణకూడా ఆ గ్రామంలో కరువైందనే చెప్పాలి.ఏదిఏమైనా ఆక్రమణకు గురైన ప్రభుత్వ క్రీడా ప్రాంగనం ప్రభుత్వానిదా...ప్రజలదా...పరులదా...జిల్లా కలెక్టర్,ఆర్డీవో,తహసీల్దార్‌లే నిర్ణయించాలని ఆ గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

## రైతులకు సబ్సీడిపై వ్యసాయ పరికరాలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త*

రైతులకు సబ్సీడిపై వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వర్షిత ఒక ప్రకటనలో మండలానికి పవర్ స్ప్రేయర్లు -12, బ్యాటరీ స్ప్రేయర్స్-75, ఎరువులు, విత్తనాలు వేసే యంత్రాలు-4, రోటావేటర్స్-3, ట్రాక్టర్ తో నడిచే డిస్కహారో 1, కల్టివేటర్స్ కెజీ వీల్స్-1, బండ్ పార్మల్-1, బ్రష్ కట్టర్-1 తదితర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, యంత్రాలు కావాల్సిన రైతులు దరఖాస్తుతో పాటు భూమి పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్ పత్రాలు, ట్రాక్టర్ పరికరాలు కావాల్సిన రైతులు ట్రాక్టర్ ఆర్‌సి, ఒక పోటోతో కార్యాలయ పనివేళల్లో ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పట్టణాన్ని హరితవనంగా మార్చాలి : మున్సిపల్ కమీషనర్



*చౌటుప్పల్, ఆగస్టు ప్రభాతవార్త*

ఇంటింటికి విరివిగా మొక్కలు నాటి పచ్చటి పట్టణంగా తీర్చిదిద్దా లని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం వన మహోత్సవ వేడుకలను నిర్వహించారు. మొక్కలను నాటి చిన్నారులకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో రోడ్లు, ఖాళీ స్థలాలు, నివాస ప్రాంతాల్లో విరివిగా మొక్కలను నాటడంతో పాటు పెంచే బాధ్యతను సైతం తీసుకుని ముందుకు సాగాలన్నారు. మొక్కలను పెంచడంతోనే స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, వార్డులను హరిత వనాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్, వార్డు ఆఫీసర్ మహేష్, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, మున్సిపల్ జవాన్ అంజయ్య, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్సీడిపై వ్యవసాయ పరికరాలు

*చౌటుప్పల్, ఆగస్టు ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల రైతులకు సబ్సీడిపై వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు కోరారు. మండలానికి పవర్ స్ప్రేయర్లు -12, బ్యాటరీ స్ప్రేయర్స్-77, ఎరువులు వేసే యంత్రాలు-1, రోటావేటర్స్-4, ట్రాక్టర్ తో నడిచే డిస్కహారో-4, కల్టివేటర్స్ కెజీ వీల్స్-1, బండ్ పార్మల్-1, బ్రష్ కట్టర్-1, గడ్డి కట్టేయంత్రం-1, పవర్ టిల్లర్-1 తదితర యంత్రాలు కావాల్సిన రైతులు దరఖాస్తుతో పాటు భూమి పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్ పత్రాలు తీసుకుని తమ కార్యాలయ పనివేళల్లో ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ట్రాక్టర్ పరికరాలు కావాల్సిన రైతులు ట్రాక్టర్ ఆర్‌సి, ఒక పోటోతో రావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సీడి, ఇతర ఓబిసిలకు 40 శాతం సబ్సీడిపై పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. రూ.లక్షకు పైగా సబ్సీడి ఉన్న యంర్తఆలను రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగిందని, వ్యక్తిగత రైతులకు ఇవ్వబడవని ఆయన తెలిపారు. సబ్సీడి యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎఓ ముత్యాల నాగరాజు కోరారు

## రైతులకోసం పెండ్లిపాకల చెరువు నీటి విడుదల

*కొండమల్లేపల్లి,4ఆగష్టు,ప్రభాతవార్త:*



పెండ్లిపాకల చెరువుకింద ఆయకట్టు నుండి సోమవారం నీటిపారుదలశాఖ ఈఈ నెహ్రూ నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెండ్లిపాకల, చింతకుంట్ల,వర్ధమానిగూడెం,అచ్చంపేట పట్టి గ్రామాలకు సంబంధించి సరిపోయేపంట నీరును విడుదల చేశామన్నారు.డి-7 కాలువద్వారా అంగడిపేటనుండి సుమారు 13 కిలోమీటర్ల దూరంనుంచి నీరు ప్రవహించి పెండ్లిపాకల చెరువులో కలుస్తుందని తెలిపారు.చెరువుకు సకాలంలో ఆయకట్టుద్వారా నీటిని విడుదల చేయడంవల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని,ఇటీవల సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతుల పంటసాగుకోసం నీటిని విడుదల చేయడంజరిగిందని చెప్పారు.వారివెంట డిఈ రమేష్,ఏఈలు భాస్కర్ ,సంతోష్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ మాదుగుల యాదగిరి,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,బచ్చనబోయిన అనిల్‌యాదవ్,పిల్లి నిర్మల్,రైతులు,గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ల గడువు పెంచండి..

*చండూరు,4ఆగష్టు,ప్రభాతవార్త:*

ఆగష్టు నుంచి నూతనంగా ముఖ ఆధారిత ప్రకారం ఆసరా ఫించన్లు ఇవ్వడం జరుగుతుందని,కంటి సమస్య ఉన్నవారికి పింఛన్ గుర్తింపు నమోదు కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పింఛన్ డబ్బులు అందించే ప్రక్రియ ఈనెల 4వ తేదీనాటికి ముగింపు చేయకుండా ఆసరాపెన్షన్ గడువు పెంచి,రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్‌దారులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సమాచారహక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో అందించే ఆసరాపెన్షన్లు 2శాతానికి మించి పంచాయితీ కార్యదర్శులు చేయడంలేదని,దీంతో పలు వురు టిసి పింఛన్‌దారులు కన్నీటిపర్యంతం అవుతున్నారని,తక్షణమే సంబం ధిత ఉన్నతాధికారులు స్పందించి పించన్లు గతంలో లాగా వేలిముద్రణ ద్వారా ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు పెద్దఎత్తున కోరుతున్నారని ఆయన తెలిపారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి ,ఆగస్టు 4 ప్రభాతవార్త:*

ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 71 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 42, సర్వే ల్యాండ్ 7, మున్సిపాలిటీ 6,జిల్లా పంచాయతీ 3,జిల్లా సంక్షేమ శాఖ 3, జిల్లా విద్యా 2 , బ్యాంకు 2, ఎస్సీ కార్పొరేషన్2, హౌసింగ్, ఆర్టీసీ, మెడికల్, పశు వైద్యం, శాఖలకు ఒక్కొకటి చొప్పున ఆర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో



జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయ్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి సునంద వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడు మృతి

*వలిగొండ ఆగస్టు 4 ప్రభాతవార్త :*

మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు వట్టిపల్లి సుధాకర్ వృత్తిరీత్యా సోమవారం మధ్యాహ్నం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు వట్టిపల్లి లింగస్వామి ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్న పేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

# మైనర్లకు వెహికల్స్ ఇస్తే కఠిన చర్యలు తప్పవు

*రామన్నపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త*



మైనర్లకు వేహికిల్స్ ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామన్నపేట సిఐ ఎన్ .వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సిపి ఆదేశాల మేరకు పట్టణంలో సోమవారం వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు మైనర్లకు వెహికిల్స్ ఇవ్వరాదని, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని, త్రిబుల్ రైడింగ్, ప్రభుత్వ నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ లక్ష్యంగా చేసుకొని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏ.ఎస్.ఐ సురేందర్ రావు, సిబ్బంది నరేష్,లింగస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

*భువనగిరి ,ఆగస్టు 4 ప్రభాతవార్త:*



ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం భువనగిరి మండలం బొల్లేపల్లి లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కి ఓపికి గా ఎంత మంది వస్తున్నారని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు.అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు, అవసరమైన మందులను అందుచీబాటుల ోఉంచుకోవాలన్నారు.. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకుఅవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు.ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని, మంచిగా చూస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నెల, ఈ నెలలో ఎన్ని డిడి లు, ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని అని అడిగారు. ఈ ఆసుపత్రి లోఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని అడిగిగారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్, సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారని , వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 04 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆత్మకూరు(ఎం) మండల పార్టీ బీజేపీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటికి బీజేపీ నాయకులు ప్రతి ఇంటిని తడుతూ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామం రేపటి మార్పు అనే అంశంపై ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని, చేతుల్లో మాత్రం శూన్యమని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, గ్రామాలు వికాసం చెందాలని అది బిజెపితోనే సాధ్యమని అందుకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కరపత్ర రూపంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి



జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బలి ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 4 ప్రభాతవార్త:*

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి కింద 7 మంది లబ్ధిదారులకు చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు బూడిద అంజమ్మ భర్త సాయిలు, కోరే లక్ష్మీ ్మ భర్త భిక్షపతి, జిల్లాల రాజిరెడ్డి, నంగునూరు రమేశ్ తండ్రి సోమనాథం, బూడిద బుచ్చయ్య, పబ్బతి అండమ్మ, జిల్లాల రాజిరెడ్డి (చెక్కు 2) మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, నాయకులు బత్తిని ఉప్పలయ్య, తండ శ్రీశైలం, ఎద్దు వెంకన్న, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 4 ప్రభాతవార్త:*

మండలంలోని పారుపల్లి గ్రామంలో కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కొప్పుల హరదీప్ రెడ్డి సహకారంతో ఉచిత వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. హైదరాబాదులోని మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, బీఆర్ఎస్ నాయకులు యాస కవిత ఇంద్రారెడ్డి, బిజ్జల సోమరాజు, దుంపల కిషన్ రెడ్డి, లక్ష్మీ ్మనారాయణ, సురేందర్ రెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చేసుకోవద్దు

*బొమ్మలరామారం ఆగస్టు 4 ప్రభాతవార్త :*



చిన్నతనంలోనే అమ్మాయిలు బాల్యవివాహాలు చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత అన్నారు సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసతులపై అవగాహన కల్పించడానికి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు బాల్య వివాహాలు చేసుకోవద్దని విద్యార్థులు బాల కార్మికులుగా పనిచేయదని వికలాంగులు వికలాంగుల ధ్రువీకరణ పత్రాలు మరియు ఆధార్ ఎలా ఎన్రోల్ ఇలా చేసుకోవాలో తెలిపారు మహిళలు వారు చేస్తున్న పని దగ్గర లైంగికంగా వేధిస్తే చట్టపరమైన కేసులు పెట్టవచ్చునని ఆమె విద్యార్థులకు తెలిపారు బాలలు తమ హక్కులను తెలుసుకోవాలని హక్కుల వివరాలను విద్యార్థితో తెలిపారు... ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సహాయ న్యాయవాది నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది

*వలిగొండ ఆగస్టు 4 ప్రభాతవార్త*

: యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా నిర్మిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చాలా సంతోషంగా ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. వారికి ప్రతి సోమవారం ప్రభుత్వం డబ్బులను వారి ఖాతాలో జమ చేసిందని, బేస్మెంట్ లేవల్ కు లక్ష, స్లాబ్ లెవల్ కు లక్ష, ఇలా ఇల్లు పూర్తయ్యే వరకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఇండ్ల నిర్మిస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్కువ ధరకే సీకు, సిమెంటు, ఇసుక అందెందుకు, మేస్త్రీలకు కూడా తక్కువ రేటుకే ఇండ్ల నిర్మాణం చేపట్టే విధంగా తాసిల్దార్, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్ లతో ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారికి కమిటీ సహకరిస్తుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీ లు పేదల పక్షాన ఇండ్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మహిళా సంఘాల వారు కూడా ఇండ్ల నిర్మాణానికి ఎస్ ఎస్ జి క్రింద లక్ష రూపాయలు లోన్ ద్వారా అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ విధంగా ఇళ్ళ



నిర్మాణానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల, అధికారులు అందరూ సహకరిస్తారని అన్నారు. ఇల్లు మంజూరి అయినా నిర్మాణం చేయలేకపోతున్న వారు మూడు రోజుల గడువు లోపట ఇళ్లను ప్రారంభించాలని, లేనియెడల వారికి తిరిగి ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని, వారు నిరాశ చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాదె. జలంధర్ రెడ్డి, ఏపీవో పరశురాం, ఏపీఎం అంజయ్య, హౌసింగ్ ఏఈ కిరణ్, స్థానిక నాయకులు బెల్లిదే నాగేశ్వర్, గ్రామస్తులు, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మిర్యాలగూడ. ఆగస్టు 4 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కాంట్రాక్టర్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టింది. డాక్టర్ల, సిబ్బంది ఓపి రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లతో ఆస్పత్రికి వచ్చే డయాలసిస్ పేషెంట్లకు చేస్తున్న సర్జరీలు, ఇతర అంశాలపై సమీక్ష చేశారు.



పేషంట్స్ వచ్చినప్పుడు క్యాజువాలిటీలో డాక్టర్లందరూ అందుబాటులో ఉండాలన్నారు. నూతన భవన నిర్మాణంలో భాగంగా పెండింగ్ లో ఉన్న రూ. 4.50 కోట్ల బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏరియా ఆస్పత్రికి 160 కేవీ జనరేటర్ సాంక్షన్ అయిందని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృ నాయకులు ఆదేశించారు. 200 పడకల ఆస్పత్రి స్థాయి పెరిగిన నేపథ్యంలో అవసరమైన ఏడుగురు శానిటేషన్ స్టాఫ్ ను నియమించుకోవాలని సూచించారు. పేషంట్లకు నాణ్యమైన సేవలను అందించాలని డాక్టర్లను ఆదేశించారు. వారి వెంట ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ సమరద్ ఉన్నారు.

## పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**ఎస్పి నరసింహ .**

*సూర్యాపేట, ఆగస్టు 04 ,ప్రభాతవార్త:*



గట్టికల్లు లో తల్లి లక్ష్మి రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో, 15 రోజుల క్రితం తండ్రి రాములు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఒంటరిగా మిగిలిన ఇద్దరు పిల్లలు. పిల్లలకు అండగా నిలిచిన సూర్యాపేట జిల్లా పోలీస్. గట్టికల్లు గ్రామంలో పిల్లల గృహాన్ని సందర్శించి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో బాగంగా పిల్లలకు నిత్యావసరాలు, పాఠ్య పుస్తకాలు, నగదు ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పి నరసింహ ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి పిల్లలను, కుటుంబాలను ఒంటరి వాళ్ళను చేయొద్దు అని కోరారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు. పిల్లల యొక్క పరిస్తిని గమనించి స్నేహపూర్వక పోలీసు, పోలీసు ప్రజా భరోసా ద్వారా పోలీసు శాఖ తరపున సహకారం అందించాలని ఈరోజు గట్టికల్లు గ్రామానికి వచ్చామని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుటుంబ పెద్దను, తల్లిదండ్రులను కోల్పోయి పిల్లలు ఈ పరిస్థితికి రావడం బాధాకరం అన్నారు. పిల్లలతో మాట్లాడుతూ బాగా చదివి పెద్ద ప్రయోజకులు కావాలని ఆకాక్షిం చారు. పోలీసు శాఖ అనగానే సమాజంలో ఒక రకమైన భావన ఉండేది, ప్రస్తుతం పోలీసులు స్నేహపూర్వక పోలీసింగ్ తో ప్రజలకు చేరువైనారు. పోలీసు అనగానే కేసులు, కోర్టులు అనే భావన వీడాలి ఇలాంటి సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు అండగా ఉంటున్నాము, పోలీసులు మనకోసం ఉన్నారు మనవారు అనే సద్భావన కలిగాలి అని కోరారు. జిల్లా పోలీసు శాఖ తరపున పోలీసు ప్రజా బరోసా కార్యక్రమం ద్వారా పిల్లలకు నిత్యావసర వస్తువులు, పుస్తకాలు, ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. పోలీసులు మంచి కార్యక్రమం చేసి పిల్లలకు అండగా నిలిచారు. ఇప్పటివరకు పిల్లలకు అండగా నిలిచిన స్థానిక ప్రజలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంవస్థలకు ఎస్పి అభినందనలు తెలిపినారు. పిల్లలను చేరదీసి వారి పోషణ, అలపాలన చూస్తున్న అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాచకొండ రమేష్, హేమలత దంపతులను ఎస్పి గారు ప్రత్యేకంగా అభిందంచి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, జిల్లా పోలీసు వెలిఫర్ సాయిరాం, సురేష్, స్థానిక ప్రజలు, యువత అన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*మోతె ఆగస్టు 4 ప్రభాత వార్త..*

పాలేరు వాగు నుంచిఅక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సోమవారం మండలంలోని అన్నారుగూడెం గ్రామ శివారు లో ఎస్ఐ అజయ్ కుమార్, సిబ్బందితో కలిసి ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ల ను సీజ్ చేసి అక్రమ వాహనదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## అల్బెండాజోల్ టాబ్లెట్ ద్వారా పిల్లలలో నులిపురుగుల నివారణ

*సూర్యాపేట ఆగస్టు 04, ప్రభాతవార్త :*



అల్బెండాజోల్ టాబ్లెట్ తీసుకోవటం ద్వారాపిల్లలలో నులిపురుగులను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించి పిల్లలలో బలహీనత, రక్తహీనత, ఆకలి లేకపోవడం వంటి సమస్యలకు, లోనవుతారనిప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 11 న జాతీయ డీవార్మింగ్ డే నిర్వహిస్తుందని తెలిపారు. డి ఈ ఓ, డి ఎం హెచ్ ఓ, డి డబ్ల్యూ ఓ, రెసిడెన్సీయల్ కో ఆర్డినేటర్లు సమన్వయము చేసుకుంటూ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, హాస్టల్ వార్డెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో, రెసిడెన్సీయల్ హాస్టల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి వైద్య సిబ్బంది ద్వారా అల్బెండాజోల్ టాబ్లెట్లు అందించాలని ఆదేశించారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ రంగంలో ఉద్యోగ సమాచారం కొరకు డిజిటల్ ఎంప్లయ్ మెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ , అనే ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. తదుపరి పోస్టల్ ని ఆవిష్కరించారు. జిల్లా అధికారులు తమ శాఖ అభివృద్ధి పనులపై అలాగే తమకి కేటాయించిన హాస్టల్స్ పాఠశాలలను తరువుగా క్షేత్ర స్థాయి లో పరిశీలించి తమకి నివేదిక అందచేయాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 57 ధరఖాస్తులు, ఎంపిడిఓ లకి 12 ధరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకి 7 ధరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 6 దరఖాస్తులు మిగిలిన 17 ధరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవి వచ్చాయని, మొత్తం 99 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించుట కొరకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురు పై కేసు

మోతె ఆగస్టు 4 ప్రభాత వార్త..

మోతె మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. వారి నుండి మూడు మొబైల్ ఫోన్లు, రూ. 1900 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రతి పేద వానికి ఇందిరమ్మ ఇల్లు

*తుంగతుర్తి, ఆగస్టు 4. ప్రభాతవాకాంగ్రెస్*

ప్రజా పాలనలో ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సొంత మవుతుందని శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ముగ్గు పోసి వారిని ఆశీర్వదించి. మాట్లాడుతూ గత ప్రభుత్వ నిరక్ష్యంతో ఇల్లు లేక పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రం ఏర్పడితే దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు, నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో ఒక్కోటి అమలు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో 56 వేల కొలువులు ఇచ్చారని తెలిపారు. పేదలకు కావాల్సిన ఇల్లు, కడుపు నిండా తినడానికి సన్నబియ్యంతోపాటు అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా అందజేస్తున్నారన్నారు. మ్రట్టి పనులు చేసినట్లు తెలిపారు

# మద్దెలమ్మ దేవాలయంలో బోనాల మహోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్, ఆగస్టు ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ రూపొందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను సోమవారం ఆలయ ప్రతినిధులు ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9న శ్రావణ శనివారంను పురస్కరించుకుని ఉదయం సుప్రభాతం, గణపతిపూజ, స్వస్తి వాచనం, అఖండ దీపారాధన, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, ఉదయం 10 గంటలకు శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయం నుంచి బోనాల బయలుదేరి బొడ్రాయిని దర్శించుకుని శ్రీ



మరుద్వతి అమ్మవారి దేవాలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక బోనాలను సమర్పించడం జరుగుతుందన్నారు. బోనాల అనంతరం జోగిని సుధాస్వామి రంగం, భవిష్యవాణి చెప్పబడునన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ ఉందన్నారు. ఆలయంలో బడుగు బాలరాజు ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్ర పారాయణం మహిళా భక్తులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి శ్రీ భవనారుషి కళానికేతన్ వారిచే పున్నమి భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహా, కర్నాటి శ్రీనివాస్, పిల్లలమర్రి యాదగిరి, గోశిక రవి, గోశిక అంజయ్య, కర్నాటి శ్రీశైలం, కోనం వినోద, పిల్లలమర్రి మధుసూదన్ తదితరులున్నారు.

# 8న జరిగే సిపిఎం జిల్లా వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త

ఈనెల 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ నిర్వహించే వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో హుజూర్‌నగర్ పట్టణ, మండల, గరిడేపల్లి, మేళ్లచెరువు, మఠంపల్లి, చింతలపాలెంలమండలాల కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆన్‌లైన్ సమావేశంలో నాయకులతో మాట్లాడి జిల్లా వర్క్‌షాప్‌కు ఎక్కువ సంఖ్యలో నాయకులను తరలించాలని కోరారు. అనంతరం జిల్లా కమిటి సభ్యులు వల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ అఖిల భారతపార్టీ మహాసభల్లోసిపిఎం పార్టీ చేయాల్సిన క్షేత్రస్థాయి




కార్యక్రమాలు, ఉద్యమాలు, పోరాటాల గురించి ఈ వర్క్‌షాప్‌లో పార్టీ, అనుబంధ సంఘాల బాధ్యులకు వివరిస్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు షేక్ యాకూబ్, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, హుజూర్‌నగర్, మఠంపల్లి మండల పార్టీ కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, మాలోతు బాలునాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని అంగన్‌వాడీ 5వ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీకార్యకర్త ఆకుల రజిని మాట్లాడుతూ పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో ఆరోగ్యకరమని అలాగే ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అందించడం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి రమావత్ నిహాల్‌కు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు రమావత్ నాగు, శారద, ఏఎన్ఎం లలిత, ఆశ వర్కర్ సుజాత, తల్లులు అనిత, శిరీష, మౌనిక, నవ్య, గోవిందమ్మ, నాగమణి, భవాని, చిన్నారులు పాల్గొన్నారు.

# పూర్తి డబ్బులు చెల్లించకుండానే షాపును అప్పగించిన వైనం

## విచారణ జరపాలని వినతి పత్రం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగష్టు 3

చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ సంవత్సరానికి కొబ్బరికాయల టెండర్లు సంబంధించి పాట పాడిన టెండర్ దారుడు నిబంధనలకు విరుద్ధంగా పూర్తి 100 శాతండబ్బులు చెల్లించకుండా దేవస్థాన ఇ.ఒ. మరికొంతమంది సిబ్బందితో కుమ్మక్కై ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న విషయంలో అతనికి వచ్చిన టెండర్ రద్దు చేయడంతో పాటు జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి ఇ.ఓను సస్పెండ్ చేయడంతో పాటు, నిబంధనల ప్రకారంగా తదుపరి మూడవ టెండర్ దారునికి టెండర్ కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కొబ్బరికాయల టెండరు దారులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కొబ్బరికాయల విక్రయానికి సంబంధించి ఇటీవలి టెండర్ నిర్వహించినారు. దీనికి అనుగుణంగా టెండర్ నిర్వహించిన తర్వాత టెండర్ పొందిన వ్యక్తి నిబంధనల ప్రకారం పాటించాల్సిన అన్ని విషయాలకు సంబంధించి వివరాలను అందజేసినారు. ఈ వేలంపాటలో టెండర్ పొందినటువంటి నార్కట్పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కల్లూరి శివ అనే వ్యక్తి డిపాజిట్టు 5.00 లక్షల రూపాయలు పెట్టి పాటపాడి టెండర్ పొందినప్పటికీ టెండర్ పొందిన తర్వాత నిబంధనల ప్రకారంగా 72 గంటల వ్యవధిలో టెండర్ నిబంధన 9 ప్రకారంగా డిపాజిట్ తో పాటు మిగిలిన 100శాతం డబ్బులను చెల్లించాలి. కానీ టెండర్ పొందిన కల్లూరి శివ నిబంధనల ను పాటించకుండా నిబంధనలకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించి కేవలం 15.00 లక్షలు మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తానికి చెక్కులు ఇచ్చియున్నారు. దీనికి దేవస్థాన కార్య నిర్వహణాధికా (ఇఓ) ఆయనతో కుమ్మక్కై అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ టెండర్ పొందిన వ్యక్తి నుండి కమీషన్లు తీసుకుని ఆయన మొత్తం డబ్బులు నిబంధనల ప్రకారం చెల్లించక పోయినా ఆయనకు సహకరిస్తూ దేవస్థాన ఆదాయానికి గండి కొడుతూ టెండర్ పొందిన వ్యక్తి నిబంధనలు పాటించకపోయినాఆయనకు పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. ఈ మొత్తం విషయాలను సమగ్రంగా పరిశీలించడంతో పాటు నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న టెండరుదారు రెండవ టెండర్ కూడా ఆయనేవేసినందున మూడవ స్థానంలో ఉన్నటువంటి యల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందినవాసానగేష్ తనకు కేటాయించాలని కోరారు. తనకు టెండర్ కేటాయిస్తే నిబంధనల ప్రకారం ఉన్న గడువు మేరకు మొత్తం డబ్బులు చెల్లిస్తాననితెలిపారు. అదే విధంగా పోయిన టెండర్ విషయంలో పూర్తి డబ్బులు దేవాలయానికి చెల్లించకుండా కమిషన్లు తీసుకుని ఆలయ ఆదాయానికి గండి కొట్టిన విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి : కలెక్టర్



చౌటుప్పల్, ఆగస్టు ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు సూచించారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో ఆయన సోమవారం ఆకస్మికంగా పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటించారు. ఇసుక, సిమెంట్, స్టీల్, ఇటుక ధరలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సామాగ్రి ధరలను కట్టడి చేసేందుకు తగిన చర్యలను ప్రభుత్వ పరంగా తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసేలా నిత్యం అధికారులు పర్యవేక్షణ చూస్తూ యజమానులను మరింత చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఎంపిఓ అంజిరెడ్డి, డిఈ నాగేశ్వర్‌రావు, ఎఈ రజియానోద్దీన్ తదితరులున్నారు.

# చర్లగూడెం రిజర్వాయర్‌ను పూర్తి చేసి రాచకొండకు లిఫ్టును ఏర్పాటు చేయాలి



సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎలాంటి సాగునీటి వనరులు లేని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించేందుకు చర్లగూడెం రిజర్వాయర్‌ను పూర్తి చేసి రాచకొండకు లిఫ్ట్ ద్వారా సాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి సోమవారం విన్నవించారు. రాచకొండలోని మునేగేల బండ వద్ద రిజర్వాయర్‌ను నిర్మించాలన్నారు. దీంతో నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలక్రిష్ణ, నోముల మాధవరెడ్డి, మెగావత్ రెడ్యా నాయక్, మల్లేశం తదితరులున్నారు.

# దండి సురేష్‌కు ఘన సన్మానం

ఎదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త

..గత నాలుగు దశాబ్దాల పాటురాజకీయ నిబద్దత, అంకిత భావంతో నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడటం వల్లే తనను జిల్లా కార్యదర్శి పదవి వరించిందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. తమ సామాజిక వర్గానికే చెంది ఇటీవల నూతనంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దండి సురేష్ ను ఘనంగా సన్మానించేందుకు గానుమున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, మాజీ కార్పొరేటర్, సీనియర్ మున్నూరుకాపు సంఘం నాయకులుశీలం శెట్టి వీరభద్రం పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లకు చెందిన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. తొలుత ఖమ్మం నగరం కాల్వ ఒడ్డు జూబ్లీ క్లబ్ వద్ద నుంచి ఆదివారం వాహనాల ర్యాలీతో ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి, నాయుడు పేట క్రాస్ రోడ్డు మీదుగా ఎదులాపురం గ్రామం లోని దండి సురేష్ స్వగృహానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు తరలి వెళ్లారు. అక్కడ సంఘం జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు అధ్యక్షతన సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆకుల గాంధీ, మేకల బిక్ష మయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, శీలం శెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరావు, చామకూరి వెంకట నారాయణ లు మాట్లాడుతూ.....విద్యార్థి దశ నుంచి నేటి వరకు సుమారు నాలుగు దశాబ్దాల పాటు నమ్మిన పార్టీ సిద్ధాంతం మేరకు ప్రజా పోరాటాలు నిర్వహించడం వల్లనే దండి సురేష్ కు అపార్టీ అదిష్టానం ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించడం తమ సామాజిక వర్గానికే గర్వకారణం అన్నారు.